


ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త
బుధవారం 31, ఆగస్టు 2022 16 పేజీలు




# ఉలిక్కిపడ్డ ఏజెన్సీ

- కుర్నపల్లి ఉపసర్పంచ్‌ని హత్యచేసిన మావోయిస్టులు
- సర్వత్రా ఆందోళన
- భయంతో వణుకుతున్న ప్రజలు

చర్ల, ప్రభాతవార్త : ఏజెన్సీలో గత మూడు సంవత్సరాలుగా ఎటువంటి అలజడులకు ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన భద్రత నడుమ మన్యం ప్రాంతాన్ని నిఘా నీడలో డేగకన్ను వేసి చూస్తున్న పోలీసు వర్గాలకు కుర్నపల్లి ఉపసర్పంచ్ ఇర్పా రాముడు హత్య కలవరపాటుకు గురిచేస్తుంది. హత్య చేయాల్సిన అంత అవసరం ఏమొచ్చింది ఉప సర్పంచ్ చేసిన తప్పేంటి అన్న ఆందోళన స్థానిక ప్రజానీకం మదిలో మెదిలిన ప్రశ్న.



2 లో...




# కేంద్ర సంక్షేమఫలాలు అర్హులకు అందాలి

## పథకాల పనితీరుపై కేంద్రమంత్రి బి.ఎల్.వర్మ సమీక్ష



ఖమ్మం ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులకు సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కేంద్ర సహకార శాఖ సహాయ మంత్రి బి.ఎల్.వర్మ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లాకలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి అధికారులతో పథకాల అమలు ప్రగతిపై కేంద్ర మంత్రి సమీక్ష నిర్వహించారు.

2 లో...



# కేంద్ర సంక్షేమఫలాలు అర్హులకు అందాలి

### పథకాల పనితీరుపై కేంద్రమంత్రి బి.ఎల్.వర్మ సమీక్ష

ఖమ్మం ప్రభాతవార్త ఆగస్టు 30 : కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ఫలాలు అర్హులకు సకాలంలో అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కేంద్ర సహకార శాఖ సహాయ మంత్రి బి.ఎల్.వర్మ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లాకలెక్టర్ వి.పి.గౌతమ్‌తో కలిసి అధికారులతో పథకాల అమలు ప్రగతిపై కేంద్ర మంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేంద్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతికి అనేక పథకాలు ప్రవేశపెట్టి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు కృషి చేస్తుందని అన్నారు. పీఎంఇజిపి, పిఎంఎంవై, పిఎంఎంఎస్‌వై, ఎంజి.ఎన్.ఆర్‌ఇజిఎస్, డిడియుజికేవై, ఎస్బీఎం, పీఎంకేకే, పీఎంకెవివై, పోషన్ అభియాన్ పథకాల అమలుపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రతి పథకం జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని ప్రణాళికాబద్ధంగా పూర్తిచేయాలన్నారు. ఆయుష్మాన్ భారత్ పథకం ఎంతో మంచి పథకమని, దీని కింద పేదవానికి మంచి ఆసుపత్రిలో మెరుగైన చికిత్సకు రూ.5లక్షల వరకు అందజేస్తుందన్నారు. జిల్లాలో పథక అమలుపై చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. రైతులకు కేంద్ర ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలన్నారు. ఉపాధి కల్పనకు, నైపుణ్య శిక్షణకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, ముద్ర యోజన కింద అర్హులకు రుణాలు అందేలా చర్యలు చపట్టాలన్నారు. జల వనరుల్లో మత్స్యసంపద పెంచుటకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని అమలు చేస్తుందన్నారు. యువతకు వృత్తి నైపుణ్య కార్యక్రమాలు చేపట్టి వారు మెరుగైన ఉపాధి పొందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమీక్షలో జిలా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై నిర్దేశిత లక్ష్యాల మేరకు అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో పీఎంఇజిపి కింద గత సంవత్సరం రూ.299.13లక్షల మార్జిన్‌తో 100



ప్రాజెక్టుల లక్ష్యానికిగాను రూ.957.75లక్షల మార్జిన్‌తో 240 ప్రాజెక్టులను సాధించినట్లు, వీటితో 2850 మంది ఉపాధి పొందినట్లు తెలిపారు. ఈ సంవత్సరం రూ.507.49 లక్షల మార్జిన్‌తో 175 ప్రాజెక్టులకు గాను సోమవారం నాటికి రూ.519.90 మార్జిన్‌తో 143 ప్రాజెక్టులు పూర్తిచేసి 1339 మందికి ఉపాధి కల్పన చేసినట్లు ఆయన అన్నారు. పీఎంఎంవై క్రింద జిల్లాలో జూన్ నాటికి 4126 ఖాతాలకు 4206.05 లక్షల రుణాలను అందించామన్నారు. పీఎంఎంఎస్‌వై క్రింద మత్స్య సంపద పెంపుకు, మత స్యకారుల ఆర్థికాభివృద్ధికి ఫిష్ సీడ్, ఫిష్ పాండ్స్, వాహనాల సదుపాయం, వసతుల కల్పనకు చర్యలు చేపడుతున్నట్లు తెఇపారు. జిల్లాలో గల సంవత్సరం వరకు 3,14,649 జాబ్‌కార్డులు ఉండగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు వాటిని 3,16,546లకు పెంచామన్నారు. ఉపాధిహామీలో గత సంవత్సరం వేజ్‌ఖర్చు కింద రూ.97.15 కోట్లు, మెటీరియల్ ఖరు ్చ కింద రూ.60.36కోట్లు ఖర్చు ్చ చేయగా ఈ సంవత్సరం ఇప్పటి వరకు వేజ్ ఖర్చు కింద రూ.65.52కోట్లు, మెటీరియల్ ఖర్చు కింద రూ.19.32 కోట్లు ఖర్చు చేశామన్నారు. జిల్లాలో 753 తెలంగాణ గ్రామీణ క్రీడా ప్రాంగణాల ఏర్పాటు లక్ష్యానికి గాను 315 పూర్తికాగా, 110 చోట్ల ప్రగతిలో ఉన్నాయన్నారు. మిషన్ అమృత్ సరోవర్ కింద 75లక్ష్యం కాగా 13 పూర్తిచేసినట్లు, 57చోట్ల పనులు ప్రగతిలో ఉన్నాయన్నారు. జిల్లాలో ఉన్న 589 గ్రామపంచాయతీల్లో వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్ల నిర్మాణం పూర్తిచేశామన్నారు. 95,754 ఇంకుడు గుంతల నిర్మాణాలకు మంజూరుకు ఇచ్చి, 68,600ల నిర్మాణాలు పూర్తిచేసినట్లు, 27,154చోట్ల ప్రగతిలో ఉన్నట్లు చెప్పారు. తెలంగాణ హరితహారం కింద ఈ సంవత్సరం ఇప్పటి వరకు 13,53,535 మొక్కలు నాటామన్నాఉ. డిడియు-జికెవై క్రింద గత సంవత్సరం వరకు 326 మందికి శిక్షణ ఇచ్చి 234 మందికి ఉపాధి కల్పించామన్నారు. ఈ సంవత్సరం 35 మంది శిక్షణలో ఉన్నారన్నారు. ఇజిఎంఎం డైరెక్ట్ ప్లేస్మెంట్ క్రింద జాబ్‌మేళా నిర్వహించగా 3 కంపెనీలు పాల్గొని 131 మందిని ఎంపిక చేసుకున్నాయన్నారు. పోషన్ అభియాన్ క్రింద ప్రతి అంగన్వాడీ కేంద్రంలో నెలకు 2 సామాజిక కార్యక్రమాలు ముందస్తు నమోదులు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం, సుపోషణాదివస్, ఆరోగ్యదివస్, వంటివి చేపట్టడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. పిల్లల పెరుగుదలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు, పిల్లల కుటుంబ సభ్యులకు పిల్ల పెరుగుదలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో నియోజకవర్గాల వారీగా శిబిరాలు ఏర్పాటు చేసి ఆయుష్మాన్ కార్డుల జారీకి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వ సెక్టార్‌లో డిజిటల్ మిషన్ నమోదు చేసినట్లు, ప్రైవేటు సెక్టార్ చేయాల్సి ఉన్నట్లు ఆయన అన్నారు. పటిష్ట చర్యలతో జిల్లాలో కరోనా కట్టడికి చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో కరోనా పూర్తిగా నియంత్రణలో ఉందని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ స్నేహలత మొగిలి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్.మధుసూదన్, డీఆర్డీవో విద్యాచందన, డిసిఓ విజయకుమారి, డిఎఫ్ఓ ఆంజనేయప్రసాద్, జిల్లా ఉపాధి కల్పనాధికారి కె.శ్రీరామ్, ఎల్డీఎం అట్లా శ్రీనివాస్‌రెడ్డి, డిసిఎస్ఓ రాజేందర్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి కె.అజయ్‌కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మాలతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉలిక్కిపడ్డ ఏజెన్సీ







### మొదటి పేజీ తరువాయి

బాహ్య ప్రపంచానికి పెద్దగా తెలియకపోయిన ఏజెన్సీ ప్రజానీకంలో మావోల చర్య మింగుడు పడని విషయంగా మారింది. గడిచిన వారం రోజుల క్రితం జీవన్‌కు బేషరత్‌గా క్షమాభిక్ష పెట్టిన మావోలు ఇంతలోనే ఇలాంటి ఘటనకు పాల్పడతారని ఉహించలేదు. భద్రాద్రికొత్తగూడెం చర్ల మండలంలోని కుర్నపల్లి పంచాయతీ ఉపసర్పంచ్‌ని సోమవారం అర్ధరాత్రి మావోయిస్టులు హత్య చేశారు. దీంతో ఏజెన్సీప్రాంతం ఒక్కసారిగా ఉలికిపాటుకు గురింది. గడిచిన మూడు సంవత్సరాలుగా ఎటువంటి అలజడులకు పాల్పడని మావోయిస్టులు కుర్నపల్లి ఉపసర్పంచ్ హత్యతతో అసలేం జరిగింది అని ఆందోళన నెలకొంది. సాయుధ మావోయిస్టులు అర్ధరాత్రి 12 గంటల సమయంలో టిఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ ఇర్పా రాముడు ఇంటికి వచ్చిన మావోలు నీతో పని ఉంది మాట్లాడాలని తీసుకుని బయటకు వెళ్ళారు. ఈ క్రమంలో అడ్డువచ్చిన భార్యను మాట్లాడి పంపిస్తామని నువ్వు కంగారు పడవద్దని చెప్పి బయటకు తీసుకుని వెళ్ళారు. అర్ధరాత్రి సమయంలో వచ్చారంటే మావోయిస్టులలే అని భావించిన ఉపసర్పంచ్ భార్య కనకమ్మ సహచరులతో పరిసర ప్రాంతంలో గమనించిన ఎటువంటి అలికిడి కనిపించలేదు. దీంతో తిరుగుముఖం పట్టిన వాళ్ళు కొన్నిగంటల తరువాత గాలించగా నడిరోడ్డుపై మృతదేహం కనిపించడంతో ఆందోళన చెందారు. మాట్లాడి పంపిస్తామని చెప్పిన వాళ్ళు ఇలా చంపివేస్తారని ఊహించని ఆమె కన్నీటి పర్యంతమైంది. గడిచిన వారం రోజుల క్రితం ప్రజాకోర్టు నిర్వహించి బేషరుతుగా మాజీ మావోయిస్టు జీవన్ విడుదల చేసిన మావోలు తాజా ఘటనకు పాల్పడడంతో మావోయిస్టులు చర్యలు అంతుపట్టని విషయంగా మారింది. ఇర్పా రాముడు పోలీసు ఇన్‌ఫార్మర్ అనే కారణంతో హత్యచేసినట్లు అక్కడ వదిలిన లేఖను బట్టి స్పష్టం అవుతుంది. తాజా ఘటనతో మావోయిస్టులు ప్రాబల్య ప్రాంతాలలో ఆందోళన నెలకొంది.

# రాష్ట్రంలో కొత్తగా 10 లక్షల ఆసరా పెన్షన్లు మంజూరు చేసిన సీఎం

### - నూతన ఆసరా పెన్షన్ ఆర్డర్స్, కార్డులు పంపిణీ చేసిన మంత్రి పువ్వాడ అజయ్



**కొత్తగూడెం, ఆగస్టు 30 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వృద్ధ, వికలాంగుల, వితంతువులకు విజయవంతంగా అందిస్తున్న ఆసరా పెన్షన్లు 65 ఏళ్ల నుంచి 57 ఏళ్లకు తగ్గించి మరింత మందికి అవకాశం కల్పించిందని, ఈ మేరకు రాష్ట్రంలో కొత్తగా 10 లక్షల ఆసరా పెన్షన్లు సీఎం కేసీఆర్ మంజూరు చేశారని రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడుతూ... ఆసరా పెన్షన్ల అర్హతకు వయో పరిమితిని 65 ఏండ్ల నుంచి 57 ఏండ్లకు తగ్గిస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకోవడం పట్ల మంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయంతో జిల్లా వ్యాప్తంగా 48 వేల మందికి వివిధ పెన్షన్లు ఇస్తుండగా 28,427 మందికి కొత్తగా ఆసరా పింఛన్లు మంజూరయ్యాయని, సంక్షేమాన్ని ప్రతీ ఒక్కరికీ విస్తరించాలని, చిత్తశుద్ధితో కేసీఆర్ లాగా ముందు చూపుతో పాలన చేస్తే క్షేత్రస్థాయిలో సంక్షేమం అందుతుందన్నారు. ఉమ్మడి జిల్లాలో రెండు లక్షలు ఉండగా, ఇప్పుడు 78 వేలు దాపు మొత్తంగా 2.78 లక్షల పెన్షన్లు ప్రభుత్వం ఇస్తుందన్నారు. సకల జనుల సర్వే ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కోటి ఐదు లక్షల కుటుంబాలు ఉండగా అందులో 46 లక్షల మంది కుటుంబాలకు ప్రభుత్వం పెన్షన్లు ఇస్తుందన్నారు. జిల్లాకలెక్టరన దురిశెట్టి అనుదీప్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, ఎమ్మెల్యేలు మెచ్చ నాగేశ్వరరావు, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్య, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషనం, మున్సిపల్ చైర్మన్ కాపు సీతాలక్ష్మీ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్‌లు పాల్గొన్నారు.



# పెన్షన్‌ల వయోపరిమితి తగ్గింపు చరిత్రలో నిలిచిపోతుంది

### - మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ

**పరకాల, ఆగస్టు 30, ప్రభాతవార్త:** వృద్దులకు అందజేస్తున్న వయో పరిమితి తగ్గింపు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని సీతారాంపురంలో నిర్వహించిన ఆసరా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వృద్దులకు వితంతువులకు వికలాంగులకు 200 రూపాయల పెన్షన్ మాత్రమే వచ్చేదని దాంతో వారికి ఇబ్బంది పడే వారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వృద్దులకు, వితంతువులకు, వికలాంగులకు ఆసరాగా ఉండాలని ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ వృద్దులు, వితంతువులకు, వికలాంగులకు ఇచ్చే పెన్షన్‌ను రెండువేలకు పెంచి వారికి కొండంత భరోసా ఇచ్చారని పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేస్తున్న రెండువేల పెన్షన్‌తో ఇళ్లలో ఉన్న వృద్దులను వారి కొడుకులు, కోడండ్లు చక్కగా చూసుకుంటున్నారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు వృద్ధాప్యంలో చాలా మంది ఓల్డ్‌ఏజ్ హోమ్‌కి వెళ్లేవారని రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం అందజేస్తున్న రెండువేల పెన్షన్‌తో ఇంట్లోనే ఉంటూ తమ కొడుకు కోడలు మనుమడు,మనుమరాండ్లతో హాయిగా గడిపేలా చేసిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామి ప్రకారం ఆసరా పెన్షన్‌కు వయోపరిమితి 50 సంవత్సరాలకు తగ్గించి మరికొంత మందికి ఆసరాగా నిలిచిన ఘనత కేసిఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పెన్షన్ వచ్చి తీరుతుందని అర్హులుగా ఉండి పెన్షన్ జాబితాలో నేరుగా సంప్రదించి పెన్షన్ పొంది ప్రభుత్వ ఆశయాన్ని నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చందుపట్ల రాజేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు దామెర మొగిళి, మడికొండ సంపత్‌కుమార్, వార్డు అధ్యక్షులు అల్లె చిరంజీవి, మాజీ ఉపసర్పంచ్‌తోముల రాజయ్య, సుధాకర్, ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు బిక్షపతి లక్కసుమన్, కుమారస్వామి, బండి శ్రీనివాస్, మోరె పరుషురామ్, బండి రాములు, పట్టణ ప్రచార కార్యదర్శి బొచ్చు జెమిని నాయకులు కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఇల్లెందు మున్సిపాలిటీలో మళ్లీ ముదిరిన ముసలం

**- సాధారణ సమావేశంలో ప్రశ్నించిన కౌన్సిలర్లు- నల్ల కండువాలతో నిరసన తెలుపుతూ హాజరు**

**- ప్రధాన ద్వారం ఎదురుగా 11 మంది కౌన్సిలర్ల నిరసన**

ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందు మున్సిపాలిటీలో మళ్లీ ముసలం ముదిరింది. మంగళవారం మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు అధ్యక్షతన సాధారణ సమావేశం జరిగింది. మొత్తం 24 మంది కౌన్సిలర్లకు గాను 19 మంది కౌన్సిలర్లు హాజరయ్యారు. వారిలో 11 మంది సభ్యులు నల్ల కండువాలు ధరించి సమావేశానికి హాజరై నిరసన వ్యక్తం చేశారు. తాము ఎదుర్కొంటున్న సమస్యలపై పలు అంశాలపై ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు చేపట్టారో ఇప్పటికీ తెలపడం లేదని, సమావేశంలో మినిట్స్ పుస్తకం ఏదని కమీషనర్ అంకుషావలిని అడుగుతుండగా, చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు జోక్యం చేసుకోవడంతో తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. తమను ప్రజల్లో దొంగలుగా చిత్రీకరిస్తున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ కండువాలతో పాటు, నల్ల కండువాలను కప్పుకొని ప్రధాన ద్వారం ఎదురుగా కూర్చొని నిరసన తెలిపారు. నిరసన తెలిపిన అనంతరం జేకే కాలనీలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి వెళ్లి తమ గోడును వివరించారు. గతంలో జరిగిన పనులపై వాటిపై శ్వేత పత్రం విడుదల చేస్తామని తెలిపారని మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా వెల్లడించారు. అయినా ఇప్పటి వరకు శ్వేత పత్రం విడుదల చేయనందున, గతంలో జరిగిన కౌన్సిల్ తీర్మాణాలను వివరించండని తెలిపామన్నారు. దానిపై జవాబు చెప్పాల్సిన కమీషనర్ ఇతర అధికారులు ఇవ్వకుండా చైర్మన్ నేనే బాస్‌ను నేను చెప్పినట్లే వినాలి, లేకుంటే బయటకు వెళ్లండని తెలిపారని అన్నారు. కౌన్సిల్ తీర్మాణం



పుస్తకం ఇచ్చి ఏం తీర్మాణాలు చేశారో చూస్తామంటే ఇవ్వలేదని తెలిపారు. అయినా తాము ఇష్టమున్నట్లు సమావేశం నిర్వహిస్తామని తెలిపారని, ఉంటే ఉండండి లేకుంటే లేదని తెలపడంతో నిరసన తెలిపామన్నారు. గతంలో కూడా 23 అంశాలతో వినతి పత్రం ఇచ్చామని, వాటిని పక్కకు పెట్టడంతో దానికి నిరసనగానే నల్లకండువా వేసుకొని సాధారణ సమావేశానికి హాజరయ్యామని స్పష్టం చేశారు. ఎజెండా అంశాలపై చర్చించాలని అడిగామని, కమీషనర్‌ను మాట్లాడనివ్వకుండా చైర్మన్ తెలపడంతో 11 మంది నిల్చొని ప్రశ్నించామని, అయితే కమీషనర్‌ను ఏమైనా అడగాలంటే ఆయన గదిలోకి వెళ్లి మాట్లాడండి, ఇక్కడి సమావేశంలో మాత్రం ఆయన సమాధానం చెప్పరని చైర్మన్ తెలిపారు. కౌన్సిల్ సమావేశంలో పాల్గొని ప్రజలు ఎన్నుకొని తమను కౌన్సిల్‌కు పంపారని, మరోవార్డు కౌన్సిలర్ లలిత శారద అన్నారు. దానికి విరుద్ధంగా మున్సిపాలిటీలో వ్యవహరిస్తున్నారని నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. అధికారులు సమాధానం చెప్పరు, చెప్పనివ్వరు, దీనికి నిరసన వ్యక్తం చేస్తున్నామని తెలిపారు. మహిళలను కించ పరచడంతో 23 అంశాలతో



కూడి ఒక కంప్లైంట్ జిల్లా అధికారులతో పాటు, మానవ హక్కులు, ఇతర కమీషన్లకు ఫిర్యాదు చేశామని, వాటిపై ఇప్పటి వరకు స్పష్టత లేనందున తాము బహిష్కరిస్తున్నామని స్పష్టం చేశారు. దీనితో గత కొంత కాలంగా నివురు గప్పిన నిప్పులా ఉన్న ఇల్లెందు పాలక వర్గం ఒక్కసారి భగ్గుమంది. మొదటి నుంచి 11 మంది కౌన్సిలర్లు చైర్మన్‌కు వ్యతిరేకంగా ఆయన విధానాలను వ్యతిరేకిస్తూ వస్తున్నామని అంటున్నారు. ఈ వ్యవహారాలన్ని పరిశీలిస్తే మున్ముందు ఎటు దారి తీస్తుందోనన్న అనుమానాలు పట్టణంలో వ్యక్తం అవుతున్నాయి. నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారు వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, మూడో వార్డు కౌన్సిలర్ కొక్కు నాగేశ్వరరావు, 11వ వార్డు కౌన్సిలర్ జేకే శ్రీను, 15వ వార్డు కౌన్సిలర్ ఛీమల సుజాత, 14వ వార్డు కౌన్సిలర్ చందా బిందు, 12వ వార్డు కౌన్సిలర్ సిలువేరు అనిత, 19వ వార్డు కౌన్సిలర్ పత్తి స్వప్న, 6వ వార్డు కౌన్సిలర్ తోట లలిత శారద, 21వ వార్డు కౌన్సిలర్ కొండపల్లి సరిత, 18వ వార్డు కౌన్సిలర్ పాబోలు స్వాతి, 7వ వార్డు కౌన్సిలర్ సామల మాధవిలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచితంగా బస్సుపాస్‌లు ఇవ్వాలి

తిరుమలాయపాలెం ప్రభాతవార్త

ప్రభుత్వ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా బస్సు పాస్‌లు ఇవ్వాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల పట్ల మొండివైఖరి అవలంభిస్తుందని, విద్యార్థులకు సరైన బస్సు సౌకర్యాలు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని, కళాశాలకు వెళ్లాలంటే సమయానికి బస్సులు రాక ఇబ్బందులు



ఎదుర్కొంటున్నారని, విద్యార్థులకు ప్రత్యేకమైన బస్సు సౌకర్యం కల్పించాలని మండల కమిటీ ఆధ్వర్యంలో ఖమ్మం డిపో మేనేజర్ ఆఫీస్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు. పిండిప్రోలు జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారని వారికి వెంటనే మౌళిక సదుపాయాలు కల్పించాలని, అదనపు తరగతి గదులు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా జాయింట్ సెక్రటరీ ఉపేందర్, సాగరిక, ప్రియాంక, గోపి, చిరంజీవి, భవాని, ఉమామహేశ్వరి, విద్యార్థులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పూజించండి

కూసుమంచి ఆగస్టు 30 ప్రభాతవార్త

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మట్టి విగ్రహాలను పూజించండి, పర్యావరణాన్ని కాపాడడంలో అందరం భాగస్వాములం అవుదామని కూసుమంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రేల విక్రమ్‌రెడ్డి అన్నారు. మంగళవారం కూసుమంచి ఉన్నత పాఠశాలలో చిన్నారులు చిట్టి చేతులతో మట్టి విగ్రహాలను తయారు చేశారు. ఈ సందర్భంగా



హెచ్.ఎం. మాట్లాడుతూ రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్‌తో తయారు చేసిన విగ్రహాలు నీటిలో నిమజ్జనం చేస్తే నీరు కలుషితమై అనేక రోగాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు మట్టి వినాయక విగ్రహాల తయారీని చేపట్టామన్నారు. ప్రతీ ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాలను వినియోగించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు పర్యావరణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమల, సౌభాగ్యం, రవికుమార్, గురువారెడ్డి, గోపాలరావు, ఉషశ్రీ, రాజశేఖర్, సిఆర్పీలు వెంకటేశ్వర్లు, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చానాయక్ వర్ధంతి వేడుకలు

కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:

దివంగత సీనియర్ కాంగ్రెస్ నేత, కామేపల్లి మాజీ సర్పంచ్ ఆంగోత్ బుచ్చా నాయక్ వర్ధంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాన సెంటర్‌లో ఉన్న బుచ్చా నాయక్ విగ్రహానికి వారి కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, కాంగ్రెస్ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. మంచికి మారుపేరు, సేవకు నిలువెత్తు నిదర్శనం బుచ్చా నాయక్ సొంతమన్నారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఘనంగా నిర్వహించిన ఈ వర్ధంతి వేడుకల్లో టీటీపీసీసీ ఈ భూక్యా బిచ్చన్న, ఆంగోత్ రమేష్, శ్రీరాములు, కృష్ణ, వెంకన్న, మంగ, లక్ష్మీ, రాంబాబు నివాళులర్పించారు.



# నేరాలు-దారుణాలు

## పెద్ద ఏసు మృతి తీరని లోటు



కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:

పండితాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండ్ల పెద్ద ఏసు మృతి తీరని లోటు అని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు, లింగాలఎంపిటిసి సభ్యులు రాంరెడ్డి జగన్నాధరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవెండ్ల రామకృష్ణ, మాలోత్ బావుసింగ్, దొడ్డ వేణు అన్నారు. ఏసు మృతదేహంపై మంగళవారం పుష్పగుచ్చాలు ఉంచి నివాళ్ళుర్పించారు. .ఏసు మృతి పట్ల తీవ్ర సంతాపంను, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఏసు అంత్యక్రియలకు ఎంపిటిసి జగన్నాధరెడ్డి ఆర్థిక సహాయం అందజేశారు.

## రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలి

కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:



కామేపల్లి మండల పరిధిలోని రైతులు ఈ కేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి భూక్యా తారాదేవి మంగళవారం కోరారు. ఈ కేవైసీ చేయించుకొనుటకు బుధవారం ఒచివరి తేదీ అన్నారు. ఈ సదవకాశంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంకా ఈ కేవైసీ చేసుకోకుండా మిగిలిపోయిన రైతులు పీఎం కిసాన్ ఈ కేవైసీని తప్పనిసరిగా చేయించుకోవాలని అన్నారు. కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ఈ కేవైసీ చేయించుకోవాల్సి ఒందిగా కోరారు. ఈ కేవైసీ చేయించుకున్నట్లయితే వచ్చే 12వ విడత డబ్బులు రైతుల ఖాతాలలో జమ అవుతాయన్నారు. ఈఈ కార్యక్రమంలో మీ సేవా నిర్వాహకులు షేక్ తాజుద్దీన్, గుడిమెట్ల శేఖర్, భూక్యా సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## పౌర హక్కులపై అవగాహన పెంపొందించుకోవాలి



కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:

పౌర హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన అలవర్చుకోవాలని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ అన్నారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ పంచాయితీ కార్యాలయంలో మంగళవారం పౌర హక్కుల పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ లూసీ మాట్లాడుతూ....రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హక్కులకు ఎటువంటి భంగం కలిగిన చట్ట ప్రకారం సాధించుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. ఆలయ ప్రవేశం చేశారు. ఈ సమావేశంలో కామేపల్లి పీఏసీఎస్ అధ్యక్షులు తీర్దాల చిదంబరరావు, ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, డీటీ టి.రవీందర్, ఆర్ఐ మౌనిక, పంచాయితీ కార్యదర్శి బి.రవికుమార్, వార్డెన్ వేణు, గ్రామ పెద్దలు శతకోటి వీరనాగులు, మూడ్ మహేందర్, కోలా వెంకటేశ్వర్లు, సిరిపురపు విలాసరావు, చల్లా కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో కేంద్ర సహాయ మంత్రి బీల్ వర్మ పర్యటన



*బోనకల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :*
పార్లమెంటరీ ప్రవాసి యోజన కార్యక్రమం ద్వారా 2రోజుల పర్యటనలో భాగంగా కేంద్ర సహకార శాఖ సహాయ మంత్రివర్యులు బిఎల్ వర్మ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణతో పాటు మంగళవారం బోనకల్ మండలం రావినూతల గ్రామంలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా భారతీయ జనతా పార్టీ దళిత నాయకుడు తాళ్ళూరి సురేష్ అస్వస్థకు గురైన కారణంగా పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు భరోసాను కల్పించారు. అనంతరం కేంద్ర మంత్రితో బేటి అయిన బీజేపీ నాయకులు ఇందులో భాగంగా స్థానిక బీజేపీ యువనేత బీపీ నాయక్ పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని బిఎల్ వర్మకు అందజేసూనత విషయాలను స్వయంగా వివరించారు. అందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి త్వరలోనే మంచి వార్తను అందజేస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రంలో కొన్ని ముఖ్య కీలక అంశాలను ఈ విధంగా క్రోడీకరించారు. ప్రతి సంవత్సరం ఉత్తీర్ణులు అయ్యే విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉన్న అర్హులైన విద్యార్థులకు, యువకులకు, ఉద్యోగ కల్పనలలో ఈ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. అందుకనుగుణంగా యువకులను ప్రోత్సహించే విధంగా హార్డ్వేర్, సాఫ్ట్వేర్ ఇతర రంగాలతో కూడిన పరిశ్రమలను, నాణ్యమైన స్కిల్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూషన్స్ ను ఖమ్మం జిల్లా పరిసర ప్రాంతాల్లో నెలకొల్పాలని ఖమ్మం జిల్లా చైతన్యవంతమైన జిల్లా ఇక్కడ అత్యంత ప్రతిభా కలిగిన మానవ వనరులు సమృద్ధిగా కల్పించే జిల్లా విద్యార్థులకు ఉన్నత చదువులకు ఓవర్సీస్ స్కాలర్షిప్ల కొరకు కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ నుండి సహాయ సహకారాలు అందించాలని, మహిళా సాధికారిక కోసం మహిళలకు అవసరమైన కొన్ని చిన్న తరహా,మధ్య తరహా పరిశ్రమలను నెలకొల్పి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, బోనకల్ రైల్వే స్టేషన్ రోడ్డు రవాణా పరిస్థితి అస్తవ్యస్తంగా మారడం కారణంగా దాదాపు 2000మంది ప్రతి రోజు అవస్థలు పడుతున్నారు. యుద్ధ ప్రాతిపదికన వెంటనే సీసీ రోడ్లను నిర్మించాలని కోరామని, అలాగే ఎస్సీ, ఎస్టీ తండాలలో గూడాలలో మల్టీపర్పస్ కమ్యూనిటీ హాళ్ళు కమ్యూనిటీ కార్పొరేషన్ ద్వారా అభివృద్ధి చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కొండపల్లి శ్రీధర్రెడ్డి, దేవికి వాసుదేవరావు, నంబూరి రామలింగేశ్వరరావు, నున్న రవికుమార్, శ్యామ్ రాథోడ్, దొంతు జ్వాల నర్సింహా, బోళ్ళ బిక్షపతి, ఏనుగు సుమన్బాబు, మరీదు పరశురాముడు, బందం నాగేశ్వరరావు, వసంతం నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక రక్షణ పథకాలపై అవగాహన

**రూ. 20లతో రూ.2 లక్షల ప్రమాద భీమా**



*బోనకల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :*
బోనకల్ లోని ఎస్బిఐ ఖాతాదారుల సేవా కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం ఎస్బీఐ బ్యాంక్ ఖాతాదారులకు, ఆటోడ్రైవర్లకు, పంచాయితీ కార్మికులకు వివిధ వర్గాల ప్రజలకు సామాజిక రక్షణ పథకాల గురించి బేసిక్స్ సబ్ కేసీఆర్ ఓ బండి జవహర్లాల్ ఖాతాదారులకు వివరించారు. 30మంది ఖాతాదారులకు భీమా చేయించి పత్రాలు అందజేశారు. కేవలం రూ. 20లు వార్షిక ప్రీమియంతో రూ. 2లక్షల ప్రమాద భీమా పొందవచ్చని తెలిపారు. సర్పంచ్ సైదానాయక్ను కలిసి ఈ యొక్క సామాజిక పథకాల గురించి వివరించారు. ప్రధాన మంత్రి సురక్షా భీమా యోజన అనేది ప్రమాద భీమా పథకం,పాలసీ తీసుకున్న వ్యక్తి ప్రమాదవశాత్తు మరణించినా లేదా వైకల్యం పొందినా ఈ పథకం అండగా ఉంటుంది. దీని కాలపరిమితి ఒక సంవత్సరం ఉంటుంది. సంవత్సరానికి ఒక్కసారి పునరుద్ధరించుకోవాల్సి ఉంటుంది. 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సున్న వ్యక్తి ప్రధానమంత్రి సురక్షా భీమా యోజనలో చేరొచ్చు. ఏదైనా బ్యాంకులో పొదుపు ఖాతా ఉండాల్సి ఉంటుంది. ఒకవేళ మీరు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలను కలిగి ఉంటే, అప్పుడు మీరు ఏదైనా ఒక బ్యాంకు ఖాతా ద్వారా మాత్రమే ఈ పథకంలో చేరాల్సి ఉంటుందన్నారు. ఈ పథకానికి వర్తించే ప్రీమియంను ఇటీవలే ప్రభుత్వం పెంచింది. ఏడాదికి రూ. 12నుంచి రూ. 20కి పెంచింది. దీంతో పాటు ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన ప్రీమియంను కూడా పెంచారు. ప్రతి సంవత్సరం జూన్ 1లోగా మీ బ్యాంకు ఖాతా నుంచి ఆటో డెబిట్ పద్ధతిలో కట్ అవుతూ ఉంటుంది. ఒకవేళ జూన్ 1 తర్వాత ఆటో డెబిట్ పద్ధతి ద్వారా మీ ఖాతా నుంచి డబ్బు కట్ అయినట్లయితే ఆ తేదీ నుంచి భీమా పథకం అమలు చేస్తారు. . ఈ కార్యక్రమంలో ఎస్బీఐ సేవ కేంద్రం నిర్వాహకులు యార్లగడ్డ శ్రీనివాసరావు, మురళి, గోపి, పంచాయితీ సిబ్బంది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసుగా మారిన రోడ్డు ప్రమాదం

**- చాకచక్యంగా వ్యవహరించి కేసు దర్యాప్తు- హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్టు**



*మధిర,ఆగస్టు 30, ప్రభాతవార్త :*
హత్య చేసి యాక్సిడెంట్గా చిత్రీకరించే ప్రయత్నం చేసిన కేసులో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి నిందితులను అదుపులోకి తీసుకున్న సంఘటన సోమవారం రాత్రి జరిగింది. ఈ నెల 22న రాత్రి మండల పరిధిలోని మాటూరు క్రాస్ రోడ్డు వదనద జరిగిన ఈ సంఘటనకు సంబంధించి వైరా ఏసీపి రెహమాన్ మంగళవారం వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి....మృతుడు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పెనుగోలను గ్రామానికి చెందిన సంగేపు వృద్ధి (32) సంఘటన జరిగిన రోజు రాత్రి మధిర నుండి పెనుగొలనుకు తిరిగి వెలుతున్న క్రమంలో ముందస్తు పథకం మేరకు మృతునికి బావ వరుస అయిన కుంచెం మధు మధిర పట్టణానికి చెందిన పోకల ప్రవీణ్,రావూరి అనిల్ అను ఇరువురి సహాయంతో మాటు వేసి మాటూరు క్రాస్ రోడ్డు బస్ షెల్టర్ ప్రాంతంలో వెనక నుండి ఇనుపరాడుతో తలపై కొట్టి హత్య చేశారు. మృతుడు చనిపోయాడు అని నిర్ధారించుకున్న తర్వాత అతను రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతి చెందినట్లుగా నమ్మించే దిశగా హతుని ద్విచక్ర వాహనాన్ని అక్కడ ఉంచి పరారయ్యారు. కాగా సంఘటన జరిగిన తర్వాత స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసుకుననన మధిర రూరల్ ఎస్సై నరేష్ పంచనామా నిర్వహించే క్రమంలో అనుమానాస్పద అంశాలు గుర్తించడంతో కేసు నమోదు చేసి మధిర సీఐ వడ్డేపల్లి మురళికి సమాచారం అందించారు. దీనిపై స్పందించిన ఆయన లోతైన విచారణ చేపట్టడంతో కేసులో అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. మృతుడి సోదరి అయిన నింధితుడి భార్య ప్రవర్తనపై అనుమానం వచ్చిన భరనత హెచ్చరించడంతో ఇటీవల ఇరువురి మధ్య వివాదం చోటుచేసుకుంది. ఈ విషయమై మృతునికి సోదరి భర్త అయిన కుంచెం మధుకు వ్యతిరేకంగా సోదరి పక్షాన మద్దతుగా హతుడు వృద్ధి వ్యవహరించడంతో నింధితుడు మధు హతుడు వృద్ధిపలమధనయ మనస్పర్ధలు నెలకొన్నాయి. ఈ క్రమంలో బావమరిది వృద్ధిపై పగను పెంచుకుననన కుంచెం మధు మధిర పట్టణం ఎస్సై కాలనీ ప్రాంతంలో నిరుద్యోగులైన ఇతనితో స్నేహంగా ఉండే పోకల ప్రవీణ్,రావూరి అనిల్లకు మద్యం తాగించి వెంట తీసుకునివెళ్ళి తను వృద్ధిని అంతమొందించ చాలనుకున్న ముందస్తు పథకాన్ని నింధితుడు మధు అమలు చేశారు. ఈ హత్య కేసుకు సంబంధించి విచారణ నిర్వహించి నింధితులను అదుపులోకి తీసుకొని సోమవారం రాత్రి మధిర జూనియర్ సివిల్ జడ్జీ ఎదుట హాజరు పరిచారు. ఈ కేసును చేదించిన మధిర సీఐ మురళి, మధిర రూరల్ ఎస్సై నరేష్, పోలీస్ సిబ్బందిని ఖమ్మం సీపీ అభినందించినట్లు వైరా ఏసీపీ రెహమాన్ తెలిపారు.




## ఎస్సీ, ఎస్టీ చట్టాల గురించి అవగాహన సదస్సు



*బోనకల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :*
బోనకల్ గ్రామాలలో ప్రతి నెల, చివరి రోజుల్లో ఎస్సీ, ఎస్టీ కాలనీలలో అంటరానితనం గురించి మండల అధికారులు ఎమ్మార్వో, ఎంపీడీవో, ఎస్సై, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ వాళ్ళు ఈ 4,5శాఖల అధికారులు కలిసి ఆ గ్రామాలలో కాలనీలో సమావేశం ఏర్పాటు చేసి వాళ్ళకేమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నాయా...? కులం పరంగా గాని చట్టపరంగా, రెవిన్యూ పరంగా వాళ్ళకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా...? అని అవగాహన కల్పించి ఎస్సీ, ఎస్టీ చట్టాల గురించి వాళ్ళకి తెలియపరుస్తూ వాళ్ళకు అవగాహన కల్పించడానికి మండల అధికారులు ఈ సభను ఏర్పాటు చేయాల్సి వచ్చింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుద్దూరు ఉమా, ఎమ్మార్వో రావూరి రాధిక, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, ఎస్సీ హాస్టల్ వార్డెన్ మార్తమ్మ, ఎఎస్ఐ బాలకృష్ణ, పోలీస్ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 1వ తేదీన డిమాండ్స్ డే



*బోనకల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :*
అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో ౧ సెప్టెంబర్ 1వ తేదీన డిమాండ్స్ డే నిర్వహిస్తున్నామని, ఈ డిమాండ్ నేను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యులు పారుపల్లి నర్సింహారావు అన్నారు. బ్రాహ్మణపల్లిలో మంగళవారం మాట్లాడుతూ. జిల్లాలో నకిలీ విత్తనాల వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారని, నకిలీ విత్తనాల అమ్మిన వారిపై కఠిన చర్యలు తీసుకొని, రైతులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు ఉద్యమంలో మరణించిన 750మంది అమరుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలని, రైతు అమరులకు స్మారక చిహ్నం నిర్మించాలని, రైతు ఉద్యమ సమయంలో రైతులపై 80వేల కేసులను ఉపసంహరించుకోవాలని, రుణ విముక్తి చట్టాన్ని చేయాలని, కౌలు పోడు రైతులకు వాస్తవ సాగుదారులందరికి సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. నాయకులు పారుపల్లి రాఘవులు, ఏలూరి రమేష్, కొంగర కృష్ణయ్య, పారుపల్లి రవి, గుడిద కృష్ణ పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్ విధానంపై క్షేత్ర ప్రదర్శన



*బోనకల్, ఆగస్టు 30, ప్రభాతవార్త :*
బోనకల్ మండలం, రాయన్నపేట గ్రామంలో డ్రమ్ సీడర్ ద్వారా వరి విత్తనాలను నేరుగా వితేనత పద్ధతిపై వ్యవసాయ విస్తరణాధికారి (ఏఈవో) నాగినేని నాగసాయి క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు. అలాగే రైతులకు ఈ పద్ధతి యొక్క ఉపయోగాలను వివరించారు. ఈ వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం వలన కూలీ ఖర్చు, నారు ఖర్చు, సమయాన్ని అధిగమించవచ్చు, ఈ పద్ధతిలో కేవలం 8నుండి 10కేజీల విత్తనం సరిపోతుంది. ఈ విధానంలో విత్తన ఖర్చు తగ్గించవచ్చు. ఈ విధానంలో సాగు చేయడం ద్వారా రైతులకు నారుమడికి అయ్యే ఖర్చు తగ్గుతుంది. నీటి వినియోగానినన 30-34శాతాన్ని తగ్గించవచ్చు. 10నుంచి15రోజులు ముందుగా కోతకు వస్తుంది. సుమారు ఎకరానికి రూ. 6వేల నుండి రూ. 8వేలు వరకు ఖర్చు ఆదా అవుతుంది. ఈ కార్యక్రమంలో రైతులు మారుపల్లి ప్రేమ్కుమార్, కృపానందం, తదితరులు పాల్గొన్నారు.




# పాల్వంచ టౌన్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన జిల్లా ఎస్పీ



పాల్వంచ, ఆగస్టు 30 - ప్రభాతవార్త: పాల్వంచ పట్టణ పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ వినీత్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన బాధితులతో వారి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు కేసుల వివరాలను అడిగారు. 5ఎస్ అమలులో భాగంగా పోలీస్ స్టేషన్ రికార్డులను ఒక క్రమ పద్ధతిలో అమర్చుకోవాలని సూచించారు., అన్ని కేసులు వివరాలను క్రమం తప్పకుండా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని చెప్పారు.

## ప్రశాంతినగర్ పంచాయతీలో తాగునీటి మోటార్ ఏర్పాటు

చుంచుపల్లి, ఆగస్టు 30 - ప్రభాతవార్త:



ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండలంలోని ప్రశాంతినగర్ పంచాయతీలో 7.5హెచ్‌పీ మోటార్‌ను ఏర్పాటు చేశారు. ఈ మోటార్ ద్వారా మిషన్ భగీరథ ట్యాంకుకు నీళ్లు ఎక్కించే విధంగా ఎంపీపీ బాదావత్ శాంతి మండల పరిషత్ నిధుల నుంచి రూ.లక్ష విలువ తో ఈ మోటార్‌ను ఏర్పాటు చేయించారు. ఇందులో భాగంగా మంగళవారం ఆమె పూజలు చేసి మోటార్ స్విచ్ ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పద్మ, ఎంపీటీసీ రుక్మిణి, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఎంఈవో

జూలూరుపాడు, ఆగస్టు 30 - ప్రభాతవార్త:



మండలంలోని పాపకొల్లు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో నిర్వహించిన సమావేశంలో ఎంఈవో జి.వెంకట్ పాల్గొన్నారు. ఎఫ్ఎల్ఎన్ బేస్ లైన్ టెస్టులు, సెప్టెంబర్ నెలలో నిర్వహించాల్సిన పీరియడ్ ప్లాన్స్, లెసన్ ప్లాన్స్, ఇయర్ ప్లాన్స్ తదితర వాటిపై అవగాహన కల్పించారు. మండలంలో ఉన్న వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న హెచ్ఎంలు, టీచర్లు స్కూల్స్ సమయాలను పాటించాలని, నాణ్యమైన విద్యను అందించాలన్నారు. మండల నోడల్ ఆఫీసర్ బాలాజీ, జూలూరుపాడు కాంప్లెక్స్ హెచ్ఎం రామిశెట్టి శ్రీనివాసరావు, పీఎన్ పురం కాంప్లెక్స్ హెచ్ఎం దుర్గాప్రసాద్, పాపకొల్లు కాంప్లెక్స్ ఇంచార్జి హెచ్ఎం బాబులాల్ తదితరులు పాల్గొన్నారు.

## హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక సాయం

కొత్తగూడెం క్రైం, ఆగస్టు 30 - ప్రభాతవార్త: అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబానికి జిల్లా ఎస్పీ వినీత్ చెక్కును అందించారు. చండ్రుగొండ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న హనుమంతరావు ఇటీవల మరణించారు. దీంతో ఆయన కుటుంబానికి మంగళవారం రూ.లక్ష విలువ చేసే చెక్కును ఎస్పీ అందించారు. ఈ నగదును పోలీస్ సంక్షేమ నిధి నుంచి అందజేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, కార్యాలయ సూపరింటెండెంట్ సత్యవతి పాల్గొన్నారు.



## సింగరేణి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ

కొత్తగూడెం, ఆగస్టు 30 - ప్రభాతవార్త:



సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో వినాయక చవితిని పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణలో భాగంగా మంగళవారం మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేశారు. డైరెక్టర్లు చంద్రశేఖర్, బలరాంలు పాల్గొని సుమారు వెయ్యి ప్రతిమలను అందించారు. వినాయక చవితి నాడు మట్టి గణనాథులనే పూజించాలని, పర్యావరణ పరిరక్షణకు అందరూ తోడ్పాటును అందించాలని కోరారు., పర్యావరణానికి హాని కలిగించే వాటికి ప్రజలు దూరంగా ఉండాలన్నారు. అదే విధంగా బర్మాక్యాంప్‌లో జీఎం పర్సనల్ బసవయ్య చేతుల మీదుగ 300 మట్టి వినాయక ప్రతిమలను అందించారు. ఈ కార్యక్రమంలో జీఎం సీపీపీ మాలకొండయ్య, జీఎం ఎన్విరాన్‌మెంట్ ఎల్‌వీ గణపతి, అధికారులు పాల్గొన్నారు.

## మట్టి గణపతే మహా గణపతి

లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 30 - ప్రభాతవార్త:



మట్టి గణపతే మహాగణపతి అని వివేకవర్ధని స్కూల్ డైరెక్టర్ అమ్మ మహేష్ అన్నారు. మంగళవారం లక్ష్మీదేవిపల్లిలోని ప్రశాంత్‌నగర్‌లో ఉన్న వివేకవర్ధని స్కూల్‌లో విద్యార్థులకు వినాయక చవితి విశిష్టతను వివరించారు. మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వెయ్యి మట్టి గణనాథుల పంపిణీ

పాల్వంచ, ఆగస్టు 30 - ప్రభాతవార్త: మాజీ పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వీరాభిమాని ఆవుల మధు ముదిరాజ్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. సుమారు వెయ్యి మట్టి ప్రతిమలు అందించారు. పాల్వంచ తహసీల్దార్ రంగాప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని రంగాప్రసాద్ పాల్గొని వీటిని అందించారు. ప్రతీ ఒక్కరూ పీవోపీ ద్వారా తయారు చేసిన విగ్రహాలను వినియోగించవద్దని, మట్టి వినాయక విగ్రహాలను పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చలువాది ప్రకాష్, చింతా నాగరాజు, ఇజ్జగాని రవి, కుశన్, కొప్పరపు రాము, సమ్మెట అప్పారావులు పాల్గొన్నారు.



## రైతాంగాన్ని బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్తున్న మోడీ

**- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి సాగర్**

ములకలపల్లి, ఆగస్టు 30 - ప్రభాతవార్త:




రైతాంగాన్ని బడా కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం అప్పజెప్పుందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.సాగర్, అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌లు ఆరోపించారు. మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో జరిగిన రైతు సంఘం జిల్లా రెండవ మహాసభలో పాల్గొని వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం నాలుగు వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చి రైతాంగాన్ని బడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే విధానాన్ని కేంద్రం మెడలు వచ్చి తిప్పికొట్టామన్నారు. ప్రభుత్వం ఉచితంగా పథకాలు రైతుబీమా, రైతుబంధు లాంటి ఎత్తివేసే ధోరణి అవలంభిస్తోందని, రైతాంగానికి సబ్సిడీ ఇవ్వకుండా కార్పొరేట్ శక్తులకు రాయితీ లిస్టు దేశాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. రైతులకు ఇప్పటి వరకు ఇస్తున్న సబ్సిడీలను కొనసాగించాలని డిమాండ్ చేశారు. కాసాని ఐలయ్య, కున్సోత్ ధర్మా, మాదినేని రమేష్, అన్నవరపు సత్యనారాయణ, యలమంచిలి రవికుమార్, కొండబోయిన వెంకటేశ్వర్లు, ఊకంటి రవికుమార్, దొడ్డా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి

పాల్వంచ రూరల్, ఆగస్టు 30 - ప్రభాతవార్త: బుధవారం ప్రారంభం కానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రజలు భక్తి శ్రద్ధలతో శాంతియుతంగా జరుపుకోవాలని పాల్వంచ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. పాల్వంచ క్రితుంగా రెస్టారెంట్‌లో జరిగిన ఉత్సవ కమిటీ సమావేశంలో కమిటీ అధ్యక్షుడు పసుమర్తి రాము మాట్లాడుతూ... పోలీస్, ఉన్నతాధికారుల సూచనలు పాటిస్తూ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా మంటపాల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కోరారు. మంటపాలు ఏర్పాటు చేసే నిర్వాహకులు మున్సిపాలిటీ అధికారుల అనుమతి తీసుకొని విద్యుత్ సౌకర్యం పొందేందుకు ఆ శాఖ ను సంప్రదించాలని అన్నారు., నవరాత్రులు చివరి రోజు పాల్వంచ అంబేద్కర్ సెంటర్‌లో పాల్వంచ ఉత్సవ కమిటీ వీహెచ్‌పీ ఆధ్వర్యంలో భారీ వేదికను ఏర్పాటు చేసి గణనాథులకు వీడ్కోలు పలికే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, ప్రజలు, మంటల నిర్వాహకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడిదేశి వెంకటేశ్వర్లు, చింతలచెరువు శ్రీనివాసరావు, మానుపూరి ప్రభాకర్, చెంచాని శ్రీనివాసరావు, భీమల్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.



# ఆసరా పెన్షన్లు పంపిణీ చేసిన వైరా ఎమ్మెల్యే

**జూలూరుపాడు, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**

మండలంలోని పడమట నర్సాపురం రైతు వేదికలో 57 సంవత్సరాల వారికి, వితంతువులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని వైరా నియోజకవర్గ ఎమ్మెల్యే బానోత్ రాములు నాయక్ అందించారు. సీఎం కేసీఆర్ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పార్టీలకు అతీతంగా పారదర్శక పరిపాలన సీఎం కేసీఆర్ కొనసాగిస్తున్నారని, ఆసరా పెన్షన్లతో వృద్ధుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత కేసీఆర్‌దేనని అన్నారు., అర్హులందరికీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందివ్వడమే లక్ష్యంగా, అన్ని



వర్గాల ప్రజల సంక్షేమం అభివృద్దే ధ్యేయంగా తెరసా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, లబ్దిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## దివ్యాంగులకు కొత్త పింఛన్లు అందించాలి

**కొత్తగూడెం, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**



గత నాలుగు సంవత్సరాలుగా కొత్త ఆసరా పింఛన్ల కోసం ధరఖాస్తు చేసుకొని ఆశగా పింఛన్ కోసం ఎదురుచూస్తున్న అనేక మంది దివ్యాంగులకు, వృద్దులకు కొత్త ఆసరా పెన్షనర్లలో తీవ్ర అన్యాయం జరిగిందని మంగళవారం కొత్తగూడెంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రోడ్డు రవాణా శాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కు టీవీపీఎస్ నాయకులు వినతిపత్రం అందించారు. టీవీపీఎస్ అధ్యక్షుడు గుండపనేని సతీష్ మాట్లాడుతూ... ఆగస్టు 15 కొత్త పింఛన్లు జారీ చేస్తామని ప్రభుత్వం చేపట్టినప్పటికి ఇంత మటుకు డబ్బులు జమ కాలేదని, దివ్యాంగులు అనేక మంది ఆసరా పింఛన్ల కోసం స్థానిక మున్సిపాలిటీలో, ఎంపీడీవో, పంచాయతీ కార్యాలయాల్లో, ధరఖాస్తు చేసుకున్నప్పటికీ జాబితాలో అనేక మంది పేర్లు లేకపోవడం బాధాకరమని అన్నారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ పింఛన్లు అందించి ఆదుకోవాలని కోరారు. అనంతరం ప్రభుత్వ విప్ రేగా కాంతారావు, కలెక్టర్ అనుదీప్, జెడ్పీ చైర్మన్ కోరం కనకయ్యలకు తమ సమస్యను విన్నవించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు కాటి నాగేశ్వరరావు, గట్ల రమేష్, మల్లేశం, కడలి సాయిబాబా, లక్ష్మీనారాయణలు పాల్గొన్నారు.

## శ్రీరాగాలో ఎకో ఫ్రెండ్లీ గణేష్ ఉత్సవం

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**




మున్సిపాలిటీ పరిధి లోని మేదరబస్తీలో ఉన్న శ్రీరాగా ప్లేస్కూల్‌లో వినాయక చవితి సంబురాలు మంగళవారం ఘనంగా జరిగాయి. ప్లేస్కూల్ చిన్నారుల ఫ్యాన్సీ డ్రెస్‌లు గంగాదేవి, వినాయకుడు, కుమారస్వామి, పార్వతీదేవి, లక్ష్మీదేవిల వేషధారణలు అందరినీ ఆకట్టుకున్నాయి. కరస్పాండెంట్ మల్లారపు వరప్రసాద్ పాల్గొని పండుగ విశిష్టతను వివరించారు. చిన్నారులను అభినందించారు. వారికి బహుమతులు అందించారు. టీచర్లు పుష్పలత, కీర్తి, రాంబాబు, అనూష, పుష్పలత పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**కొత్తగూడెం, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వ రరావు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సిద్ధి విఘ్నేశ్వరుడి దయ వల్ల ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ గణనాథుని వేడుకుంటున్నామని అన్నారు.

## శ్రీచైతన్య స్కూల్‌లో మట్టి గణనాథులను తయారు చేసిన విద్యార్థులు

**పాల్వంచ, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**



పాల్వంచలోని కాంట్రాక్టర్స్ కాలనీలో ఉన్న శ్రీచైతన్య విద్యార్థులు వారి సొంత ప్రతిభతో మట్టి వినాయక ప్రతిమలను తయారు చేశారు. ఈ సందర్భంగా వాటికి రంగులద్ది ఒక దగ్గరకు చేర్చి కనుల పండుగ చేశారు. అనంతరం పాఠశాలలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ మట్టి గణనాథులనే పూజించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఇస్మాయిల్, డీన్ నాగేశ్వరరావు, సీ ఇంచార్జి నరేష్, ప్రైమరీ ఇంచార్జి వర్ధిని, పీపీటీ ఇంచార్జి, శిరీష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత

**పాల్వంచ, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**



పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యత అని, వినాయక చవితి పర్వదినాన మట్టి గణపతులనే పూజించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని పాత పాల్వంచలో ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారీస్ పౌడర్‌తో తయారు చేసిన విగ్రహాల వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుందన్నారు. పీవోపీ విగ్రహాలకు ఉపయోగించిన రసాయనాల రంగుల వల్ల జలకాలుష్యం ఏర్పడుతుందని, ఈ నీటి వనరులను ప్రజలు ఉపయోగించడం వల్ల అనారోగ్య సమస్యలు ఏర్పడుతాయన్నారు. వార్డు ఆఫీసర్లు భీమయ్య, రామిశెట్టి కోటేశ్వరరావు, బొందిల రాంబాబు, గడ్డం రమణయ్య, ఆర్‌పీలు సాబీరా బేగం, అరుణ, గ్రామ స్తులు కఠారు చంద్రశేఖర్, పద్మ, బొడ్డు రమేష్, పాల్గొన్నారు.

## ఆర్టీజన్ కుటుంబానికి ఆర్థిక సాయం

**పాల్వంచ, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**



కేటీపీఎస్‌లో పనిచేస్తూ మృతి చెందిన ఆర్టీజన్ సిద్దెల కృష్ణ కుటుంబానికి తోటి ఉద్యోగులు, అధికారులు ఆర్థిక సాయం చేశారు. మంగళవారం కేటీపీఎస్‌లో రూ.30 వేల నగదును కుటుంబానికి అందించారు. ఏడో దశ డివిజన్ ఇంజనీర్లు బలరాం, ఏడీఈలు రాంబాబు, ప్రవీణ్, ఏఈలు నాగరాజు, షబ్బీర్, ఉద్యోగులు, ఆర్టీజన్లు పాల్గొన్నారు.

## మట్టి గణపతి ప్రకృతిహితమే పండుగల పరమార్ధం

**కొత్తగూడెం, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**



వినాయక చవితి ఉత్సవాలకు దేశం యావత్తు సిద్దమవుతోందని, పండుగలు, సంప్రదాయాల పరిరక్షణతో పాటు సామాజిక బాధ్యతను కూడా తీసుకోవాల్సిన తరుణమని, సునిశితంగా గమనిస్తే ప్రతీ పండుగ వెనుక ఓ మహోన్నత లక్ష్యం దాగి ఉందని టీపీసీసీ మెంబర్ ఎడవల్లి కృష్ణ అనానరు. కాలుష్యానికి కారణమయ్యే ప్రజలకు ఇబ్బందులు సృష్టించే పద్దతులు పక్కన బెట్టి పర్యావరణ గణపతులకు ప్రాధాన్యత ఇద్దామని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్‌తో తయారు చేసిన వాటిని వాడవద్దన్నారు. మట్టి గణనాథులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. అందరూ మట్టి గణనాథులనే పూజిద్దామని ఒక నిర్ణయం తీసుకోవాలని, పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని చెప్పారు.

## పారిశుధ్య కార్మికులకు తీవ్ర అన్యాయం

**- వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇంచార్జి నరాల సత్యనారాయణ**

**కొత్తగూడెం టౌన్, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్రంలో గత 25 సంవత్సరాలుగా, శానిటైజర్లు విధానంలో నెలకు రూ.500తో పనిచేస్తున్న శానిటైజర్స్ పారిశుధ్య కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ ఇంచార్జి నరాల సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పారిశుధ్య కార్మికులకు నెలకు రూ.15,500 వేతనం ఇస్తామని చెప్పి, ఇప్పుడు రూ.7500 మాత్రమే ఇస్తున్నారని, కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి ప్రభుత్వ ఆస్పత్రుల్లో నిరంతర సేవలు అందించిన శానిటైజర్స్ పారిశుధ్య కార్మికులకు అన్యాయం చేస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వం చెప్పిన విధంగానే పారిశుధ్య కార్మికులకు రూ.15,500 వేతనం చెల్లించాలని, ప్రతీ ఒక్కరికీ పీఎఫ్ నెంబర్ ఇవ్వాలని, శానిటైజర్స్ విధానంలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులను పర్మినెంట్ చేయాలని చెప్పారు. ధరావత్ మురళి, వాసు, కిరణ్, సలీం, శ్రీను పాల్గొన్నారు.

## లబ్దిదారులకు పింఛన్లకార్డుల అందజేత

**లక్ష్మీదేవిపల్లి, ఆగస్టు 30 - ప్రభాతవార్త:**

రాష్ట్ర రవాణాశాఖా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ చేతుల మీదుగా కొత్త పింఛన్ల పంపిణీలో భాగంగా లక్ష్మీదేవిపల్లి మండలం నుంచి ఐదుగురు లబ్దిదారులకు కొత్త పింఛన్ కార్డులను అందించారు. కొత్తగూడెం క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో కల్లుగీత కార్మికులు, ఒంటరి మహిళ, వితంతు పింఛన్, వృద్దాప్య పింఛన్ ఇలా ఐదుగురికి పింఛన్ కార్డులు ఇప్పించడం జరిగిందని ఎంపీడీఓ రామారావు తెలిపారు. మండలంలోని 31 పంచాయతీల్లో మొత్తం 994 మందికి పింఛన్లు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు.



# గిరిజన విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి

**-ప్రభుత్వ పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**-పీఎంహెచ్ హాస్టల్ భవనానికి స్థలపరిశీలన చేసిన ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*







రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కొరకు ప్రవేశపెడుతున్న వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని భద్రాచలం ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు తెలిపారు. దుమ్ముగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల సౌకర్యార్థం సుమారు కోటి రూపాయల నిధులతో నిర్మించే పీఎంహెచ్ హాస్టల్ భవన నిర్మాణానికి మంగళవారం స్థల పరిశీలన చేశారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కనే ఉన్న స్థలాన్ని పీవో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ .. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు ఉండే విధంగా పీఎంహెచ్ హాస్టల్ భవనాన్ని నిర్మించాలని, అలాగే కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు క్రీడామైదానానికి సంబంధించిన స్థలాన్ని కూడా ఆయన పరిశీలించారు. బాలురకు, బాలికలకు వేరువేరుగా సౌకర్యాలు ఉండేలా పీఎంహెచ్ హాస్టల్ భవన నిర్మాణం జరగాలని అదికారులను ఆదేశించారు. విద్యార్థులకు క్రీడలు ఆడుకునే విదంగా క్రీడాస్థలాన్ని కూడా సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులతో పీవో మాట్లాడుతూ .. ఎంపీసీ సబ్జెక్టు తీసుకున్న విద్యార్థులు జేఈఈ మెయిన్స్ కోచింగ్ కొరకు బైపీసీ సబ్జెక్టు తీసుకున్న విద్యార్థులు నీట్ పరీక్షల కొరకు ఇప్పటి నుండే సిద్ధం కావాలని, శ్రద్ధగా కోచింగ్ తీసుకుంటే జేఈఈ మెయిన్స్, నీట్‌లో ర్యాంకు సాధించవచ్చునని, తద్వారా ఇంజనీర్లు, డాక్టర్‌లుగా జీవితంలో స్థిరపడే అవకాశాలు ఉంటాయని విద్యార్థులకు తెలిపారు. అలాగే హెచ్ఈసీ, సీఈసీ చదువుతున్న విద్యార్థులు సెంట్రల్ యూనివర్సిటీ పరీక్షల కొరకు సిద్ధం అవ్వాలని భారతదేశ వ్యాప్తంగా పోటీ పరీక్షలు ఉంటాయని, ఆ పరీక్షలకు సన్నద్ధం అవ్వడానికి విద్యార్థులకు వచ్చే స్కాలర్‌షిప్‌తో చదువుకోవాలని, తప్పనిసరిగా పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులు అవితే ఉద్యోగాలు వస్తాయని, అందుకు విద్యార్థులు తగిన ప్రణాళికలు రచించుకుని పరీక్షలకు సిద్ధం కావాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏటీడీవో నర్సింహారావు, డీఈ హరీష్, ఏఈలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, కళాశాల ప్రిన్సిపాల్ ఎల్.వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం సర్పంచ్ ఎం.రాజేష్, ఎంపీటీసీ కొర్సా చిలకమ్మ, కళాశాల అద్యాపకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# త్వరలోనే సీఎం చేతుల మీదుగా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

*కొత్తగూడెం, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*



త్వరలోనే సీఎం కేసీఆర్ చేతుల మీదుగా జిల్లా టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు అన్నారు. టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం నిర్మాణ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. దేశంలోనే అత్యంత బలమైన పార్టీ టీఆర్ఎస్ పార్టీ అన్నారు. రాష్ట్ర ప్రజలు పార్టీని గుండెల్లో పెట్టుకొని రెండుసార్లు అధికారం కట్టబెట్టారని, తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగిన టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో పార్టీ కార్యాలయాలను నిర్మించిందన్నారు. కార్యకర్తల సమస్యలు తెలుసుకోవడానికి, జిల్లా కేంద్రానికి వచ్చిన వారికి కార్యాలయం అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముంపు నుండి మండల ప్రజలను కాపాడాలి

*సారపాక ప్రభాతవార్త :*



పోలవరం ముంపు నుండి బూర్గంపహాడ్ మండల ప్రజలను కాపాడాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండలంలోని సారపాక సిపిఐ పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి ముువ్వా వెంకటేశ్వరావు అధ్యక్షతన మంగళవారం సమావేశం నిర్వహించారు.. ఈ సమావేశంలో అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణం వల్ల బూర్గంపహాడ్ పూర్తిగా నీటమునుగుతుందని వారికి పోలవరం నిర్వాసితుల కింద ఆర్ అండ్ ఆర్ మెరుగైన ప్యాకేజీ ఇవ్వాలని అలాగే 2013 భూసేకరణ చట్టం ప్రకారం కంటే నాలుగు రెట్లు భూములకు నష్టపరిహారం ఇవ్వాలని, సారపాకలో ఉన్న ఐటీసీ పిఎస్‌పీడీని దానిపై ఆధారపడే ప్రత్యేక్ష, పరోక్షంగా ఉన్న ప్రజలను కాపాడడం కోసం మోతే నుండి కరకట్ట నిర్మాణం చేపట్లాలని ఈ సమావేవంలో అఖిలపక్ష నాయకులు తీర్మానం చేయడం జరిగింది. అన్ని రాజకీయ పార్టీల నుండి పొలిటికల్ జేసిని ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశంలో టిడిపి, కాంగ్రెస్, బిజెపి, సిపిఐ, సిపిఎం, ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు అందరూ పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సేవలు.. ప్రశంసాపత్రాలు

**మయూరీసెంటర్ నుండి పాదయాత్ర**

**రఘునాథపాలెంలో ముగింపుకు తీర్మానం**

**వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు అనిల్‌కుమార్**

*రఘునాథపాలెం ఆగస్టు 30 ప్రభాతవార్త*



స్వచ్ఛంద సేవలు.. ప్రశంసాపత్రాలను సేవల్లో భాగస్వాములు కావాలని కార్యక్రమాల నిర్వహణలో ప్రతిఒక్కరూ సమన్వయంతో ముందుకు సాగుతూ ఐక్యంగా నిలబడాలని ఎస్.ఎస్.బి.ఎం. వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు కొంగర అనిల్‌కుమార్ అన్నారు. రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామానికి చెందిన ఖమ్మంజిల్లా ఎస్.ఎస్.బి.ఎం. అధ్యక్షులు మంద సంజీవరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సెప్టెంబర్ 20వ తేదీన ఖమ్మం నగరంలోని మయూరీ సెంటర్ నుండి రఘునాథపాలెం వరకు పాదయాత్ర నిర్వహించాలని ముగింపు సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా సేవా కార్యక్రమాల్లో భాగంగా విశిష్ట సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మందా తిమోతి, జిల్లా మండలం బాధ్యులు, పాస్టర్‌లు, గౌరవ అధ్యక్షులు నేలాల బాలస్వామి, కంచర్ల దయాకర్, ఇమ్మానియేల్, ప్రేమ్‌కుమార్, అభిషేక్, బోడా డానియేల్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ ఇసాక్‌సాహో, ఎంఎస్.డేవిడ్‌రాజు, డాక్టర్ చిన్ని మాధవరావు, జోసెఫ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూవిజన్‌లో వినాయకచవితి పర్వదిన వేడుక

*ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 30 ప్రభాతవార్త*

మన సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలపై చిన్నారుల్లో అవగాహన కల్పించేందుకు నగరంలోని న్యూవిజన్ పాఠశాల ప్రైమరీ, ప్రీ ప్రైమరీ విభాగం చిన్నారులు వినాయక చవితి పర్వదిన ముందస్తు వేడుకను మంగళవారం నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. పర్యావరణాన్ని పరిరక్షించుటకు మట్టి విగ్రహాలు పూజించే ఆవశ్యకతను, 21 దళాల ప్రాధాన్యత వాటిలోని ఔషధ గుణాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. రంగు రంగుల దుస్తులు ధరించి మట్టి వినాయక విగ్రహాలతో చిన్నారులు కళకళలాడారు. ఈ కార్యక్రమంలో న్యూవిజన్ విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ సి.హెచ్.కార్తీక్, ప్రైమరీ ప్రిన్సిపాల్ సి.హెచ్.మాధవి, ప్రీప్రైమరీ ఇన్‌ఛార్జి శ్రీలేఖ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.















## అనాథలకు చీరలు పంపిణీ

కార్పొరేషన్ ఆగస్టు 30 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సెంట్‌మేరీస్ వైద్యశాలలో ఉన్న అనాథ, అభాగ్య, ఒంటరి మహిళలకు ఉచితంగా చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లగడపాటి వెంకటేశ్వరరావు హాజరై తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలలో భాగంగా మంగళవారం మహిళలకు ఉచితంగా చీరలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలియజేశారు. సమాజం కోసం సమాజ శ్రేయస్సు కోసం మేమున్నాము అంటూ మా తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంక్షేమ సంఘం తరుపున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. లగడపాటి వెంకటేశ్వర్లు, సిద్ధంశెట్టి శ్రీకాంత్, వెల్లంపల్లి వెంకటసుబ్బారావు, సిద్ధంశెట్టి నాగమణి, చేదే జనార్ధన్, కొదుమూరు భద్రయ్య, తామ్ర పత్ర గ్రహీత వెంపటి రంగారావు, వేముల సుధీర్, బాబు, వాసవి క్లబ్ కేజీఎఫ్ అవార్డు గ్రహీత బూర్లె పుల్లారావు, పాల్గొన్నారు.

# ఓం గం గణపతే నమః

### ఊరూ వాడ వినాయక జపమే
### నవరాత్రులు పూజలందుకోనున్న లంబోదరుడు

ఖమ్మంకల్చరల్ ప్రభాతవార్త ఆగస్టు 30

ఆది గణపతికి తొలిపూజకు వేళయ్యింది. ఊరు-వాడ గణనాథుని జపమే. విజయాలందించే సిద్ధి వినాయకుని వ్రతంతో గణనాథుని కొలిచే గడియ రానే వచ్చింది. ఏటా భాద్రపద శుద్ధ చవితినాడు లంబోదరునికి ప్రత్యేక పూజలు చేయటం ఆనవాయితీ. ఈ ఏడాది వినాయక చవితి నేటి బుధవారం సూర్యోదయంతో ప్రారంభమైంది. వినాయక చవితి వచ్చిందంటే చాలా అందరిలోనూ రెట్టింపైన ఉత్సాహం వస్తుంది. చిన్నా పెద్దా తారతమ్యమే లేదు. మండపాల వద్ద అదిరిపోయే డ్యాన్సులతో పాటు భక్తిశ్రద్ధలతో ఆ గణనాథున్ని కొలిచేచేందుకు ప్రత్యేక పూజలు చేస్తుంటారు. ఎక్కడ చూసినా సిద్ధి వినాయకుని పాటలతో మారుమ్రోగిపోవాల్సిందే.

**వీధులన్నీ భక్తులతో సందడే సందడి..**

నేడు గణనాథుడు కొలువుతీరనున్న నేపథ్యంలో భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి పూజా సామాగ్రిని కొనుగోలు చేశారు. ఖమ్మంలో వీధులన్నీ భక్తులతో సందడిగా మారాయి. పూజకు సామాగ్రిని కొనుగోలు చేసేందుకు పెద్దఎత్తున భక్తులు తరలి వచ్చారు. ఖమ్మం నగరంలోని ప్రధాన వీధులైన ఇందిరానగర్, సర్దార్‌పటేల్ స్టేడియం, పాతబస్టాండ్‌సెంటర్, పెవిలియన్‌గ్రౌండ్, డిఆర్‌డిప ప్రాంతం, కాల్వఒడ్డు, కమాన్‌బజార్, గాంధీచౌక్, చర్చికాంపౌండ్, జెడ్పీసెంటర్ దాదాపు అన్ని ప్రాంతాల్లో రోడ్లకి ఇరువైపులా పూజాసామాగ్రి పత్రి అమ్మకాలు జోరుగా సాగాయి. పూజకు కావాల్సిన సామాగ్రిలో పసుపు, కుంకుమ, గంధం, అగరవత్తులు, పాలవెల్లి తమలపాకులు, పూలు, పండ్లు, కొబ్బరికాయలు, బెల్లం, తోరం, కుందులు, నెయ్యి, నూనె, వత్తులు, పత్రి ఉద్ధరిణ, అరటి ఆకులు, గొడుగులు ఇలా పూజకు కావాల్సిన సమస్త సామాగ్రిని కొనుగోలు చేశారు.



**విఘ్నేశ్వరుని పూజా విధానం..**

ముందుగా పసుపు వినాయకుడికి దీప, దూప నైవేద్యాలు పూర్తిచేసి ఆ తర్వాత మీరు తీసుకొచ్చిన వినాయక విగ్రహానికి ప్రాణప్రతిష్ట చేసి పూజించాలి. ఏటా భాద్రపద శుద్ధ చవితి రోజు లంబోదరుడికి ప్రత్యేకపూజలు చేయటం వల్ల విశిష్టమైన గౌరవం అష్టఐశ్వర్యం, ఆరోగ్యం, సిరిసంపదలు, పిల్లాపాపలతో కలకాలం సుఖశాంతులతో తులతూగేలా స్వామివారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని భక్తులు ప్రగాఢనమ్మకం. కుటుంబ సమేతంగా పూజామందిరం వద్ద కూర్చుని వీలైతే సెల్‌ఫోన్‌లో పొందుపరిచిన పూజావిధానాన్ని అనుసరిస్తూ ప్రతి ఇంట్లో కూడా ప్రత్యేకంగా పూజలు చేసుకోవచ్చు. గుడిలో ఉండే పూజారి ప్రతి ఇంటికీ వచ్చి పూజలు చేసే అవకాశం లేకపోవడం వలన ప్రసారమాధ్యమాల్లో పొందుపరిచిన పూజావిధానాన్ని అనుసరిస్తూ పూజలు చేసుకోవటం ఉత్తమం. దాదాపు ఇదే విధానాన్ని ప్రతి ఇంట్లో గత కొన్నేళ్లుగా పాటిస్తూ వస్తున్నారు. ఛత్రమాచ్ఛాదయామి, చామరేణ వీచయామి, నృత్య దర్శయామి, గీతం శ్రావయామి, ఆందోళికా నారోహయామి, గజా నారోహ యామి, అశ్వనారోహయామి, సమస్త రాజోపచార, భక్త్యోపచార, శక్త్యోపచార పూజాన్ సమర్పయామి అంటూ స్వామిపై పుష్పాక్షితలు వేసి స్వామికి నమస్కారం చేసుకోవాలి.

**విఘ్నేశ్వరుని కథ.. వ్రతకల్పము..**

(పూజకు కూర్చున్న వారు అక్షింతలను చేతిలో పట్టుకొని విఘ్నేశ్వరుని కథను ప్రారంభించాలి). సూత మహాముని శౌనికాది మునులకు విఘ్నేశ్వరోత్పత్తియు, చంద్రదర్శన దోషకారణంబును, దాని నివారణను ఇలా చెప్పెను. పూర్వం గజరూపం గల రాక్షసేశ్వరుడు శివుని గూర్చి ఘోర తపస్సు చేశాడు. అతని తపస్సుకు మెచ్చి పరమేశ్వరుడు ప్రత్యక్షమై ఒక వరాన్ని కోరుకోమన్నాడు. అంత గజాసురుండు పరమేశ్వరుని స్తుతించి స్వామీ! నీవు ఎల్లప్పుడు నా ఉదరమందు నివసించి ఉండమని కోరాడు. భక్త సులభుండగు పరమేశ్వరుడు అతని కోర్కె దీర్చుటకు గజాసురుని ఉదరమందు ప్రవేశించాడు. కైలాసాన పార్వతీదేవి భర్త జాడ తెలియక పలు ప్రదేశాలలో అన్వేషిస్తూ కొంతకాలానికి గజాసురుని గర్భంలో ఉన్నాడని తెలుసుకొని రప్పించుకొని మార్గం తెలియక పరితపిస్తూ విష్ణుమూర్తిని ప్రార్థించి తన పతి వృత్తాంతం తెలిపి మహాత్మా నీవు పూర్వం బస్మాసురుని బారినుండి నా పతిని రక్షించి నాకు యొసంగితివి. ఇప్పుడు కూడా ఉపాయాంతరంచే నా పతిని రక్షింపుము అని విలపించింది. శ్రీహరి పార్వతీదేవిని ఓదార్చి ధైర్యం చెప్పి పంపాడు. మయోపాయంతో శ్రీహరి గజారుసుడి ఉదరాన్ని చీల్చి పరమేశ్వరుడిని బయటకు రప్పించాడు. అంతట భర్త రాకకై ఎదురుచూస్తున్న పార్వతీదేవి స్నానానికి వెళుతూ నలుగుపిండితో బాలుడిని చేసి ప్రాణంపోసి ద్వారానికి కాపలాగా ఉంచి వెళ్లింది. గజాసురుని ఉదరం నుండి బయటకు వచ్చిన పరమేశ్వరుడు కైలాసానికి వచ్చి లోనికి వెళుతుండగా బాలకుని రూపంలో ఉన్న విఘ్నేశ్వరుడు అడ్డగించటంతో కోపోద్రిక్తుడైన పరమేశ్వరుడు ఆబాలుని సంహరించాడు. అంతట స్నానానంతరం వచ్చిన పార్వతీదేవి పరమేశ్వరుని చూసి ఆనందమొంది పరవశించుచు వారి మాటల్లో ద్వారపాలకునిగా ఉన్న బాలుని వృత్తాంతం తెలుసుకొని పార్వతీదేవి దు:ఖితురాలైనది. అంతట పరమేశ్వరుడు ఆబాలుని బ్రతికించుటకు గజాసురుని శిరస్సును అమర్చ ప్రాణం ప్రసాదించి గజాననుడు అని నామకరణం చేశారు. అతనిని పుత్ర ప్రేమంబున ఉమామహేశ్వరులు పెంచుకున్నారు. ఆ నాటి నుండి గజాననుడు ప్రత్యేకపూజలు అందుకుంటున్నాడు. చేతిలో ఉన్న అక్షింతలను కొన్ని విఘ్నేశ్వరుని పాదాలచెంత ఉంచి కొన్ని మీ శిరస్సుపై వేసుకొని మిగిలినవి పిల్లల శిరస్సులపై వేసి దీవించండి.

## శ్రీనగర్ రెజోనెన్స్‌లో వినాయకచవితి వేడుకలు

ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 30 ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ కొరకు మట్టి విగ్రహాలతో స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజోనెన్స్ విద్యార్థులు పూజలు నిర్వహించారు. ప్రజలలో అవగాహన కలిగించటం కోసం విద్యార్థులు మట్టి విగ్రహాలను తయారుచేశారు. సకలాభీష్ట ప్రధాత అయిన వినాయకుని పుట్టిన రోజు వేడుక వినాయక చవితిని స్థానిక రెజోనెన్స స్కూల్ చిన్నారులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తమ చిన్న చిన్న చేతులతో వినాయక ప్రతిమలను తయారుచేసి ఆ విగ్రహాలతోనే పూజలు జరిపి అందరికీ ఉండ్రాళ్లు, కుడుములు, పంచారు. గణాలకు అధిపతి, శబ్దాలకు జ్యేష్ఠరాజు, ప్రణవ స్వరూపుడు అయిన వినాయకుడిని పూజించవలసిన అవసరాన్ని పండుగ ప్రాముఖ్యతను పాఠశాల డైరెక్టర్ కృష్ణవేణి వివరించారు. విద్యార్థులకు శుభాకాంక్షలు, ఆశీస్సులు అందించారు. మన సంస్కృతి, సంప్రదాయాలపట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేవిధంగా వేడుకలు నిర్వహించటం ఎంతో ముఖ్యమని రెజోనెన్స్ డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ యం.ప్రసన్నరావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## వినాయక విగ్రహాల తయారీలో స్ప్రింగ్‌లీఫ్ విద్యార్థుల ప్రతిభ

ఖమ్మంవిద్యావిభాగం ఆగస్టు 30 ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణోద్యమంలో భాగంగా మంగళవారం నిర్వహించిన వినాయక విగ్రహాల తయారీలో హార్వెస్ట్ స్ప్రింగ్‌లీఫ్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చూపాఉ. వివిధ రకాల పండ్లు కూరగాయలు, పసుపు, ఉల్లిగడ్డలు, పిండి, మట్టితో ఎంతో అందంగా విగ్రహాలను తయారుచేసి వారి ప్రతిభను చాటారని హార్వెస్ట్ ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి తెలియజేశారు. విద్యార్థులకు పర్యావరణం పట్ల అవగాహన కలిగే విధంగా వివిధ రకాల పదార్థాలతో వినాయక విగ్రహాలను విద్యార్థులచే తయారు చేయించి వినాయక చవితి పండుగ ప్రాముఖ్యతను తెలుగు ఉపాధ్యాయులచే తెలియజేయడం జరిగిందన్నారు. కొత్తదనంగా ఆలోచించి వివిధ రకాల సముదాయాలచే ఈ అంశాన్ని ఎంచుకోవడం ఎంతో అభినందనీయమని ప్రిన్సిపల్ తెలియజేశారు.

## హత్య కేసులోని నిందితుడికి జీవిత ఖైదు శిక్ష

ఖమ్మంక్రైం ఆగస్టు 30 ప్రభాతవార్త

తీవ్రమైన నేరం కింద దోషిగా నిర్ధారించబడిన వ్యక్తికి జీవిత ఖైదు శిక్ష, రూ.100 జరిమానా విధిస్తూ ఖమ్మం జిల్లా సెషన్స్‌కోర్టు ప్రధాన న్యాయమూర్తి డా .టి.శ్రీనివాసరావు మంగళవారం తీర్పు వెల్లడించారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం బాలాఘడ్ జిల్లా పీపటోలాకు చెందిన కొంతమంది కూలీలు గత ఏడాదిలో ఖమ్మంజిల్లా రఘునాథపాలెం మండలం ఎన్వీబంజరకు వ్యవసాయ కూలీ పనుల కోసం వచ్చి పనులు చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఓ రైతు వద్ద పనిచేయగా వచ్చిన కూలీ డబ్బుల విషయంలో ఇద్దరు కూలీలు దయాళ్, మడివి సేత్రాం అనే వ్యక్తుల మధ్య వాగ్వాదం తలెత్తింది. మద్యం మత్తులో ఉన్న ఇద్దరూ చాలా సేపు వాదించుకున్నారు. ఒకరిపై ఒకరు దాడి చేసుకున్నారు. ఈ సమయంలోనే క్షణికావేశానికి గురైన మడివి సేత్రాం అనే వ్యక్తి కూరగాయలు తరిగే చాకుతో దయాళ్ ఛతిపై బలంగా పొడవడంతో దయాళ్ అక్కడికక్కడే మరణించాడు.

**వంద రూపాయలు కారణమనే..**

మడివి సేత్రాం, దయాళ్ మధ్య ఘర్షణ జరుగుతున్న సమయంలో అక్కడే ఉన్న ఇతర కూలీలు, స్థానికులు ఈ ఘటన చూసి భయభ్రాంతులకు గురయ్యారు. వెంటనే నిందితుడిని బంధించి పోలీసులకు అప్పగించారు. గత ఏడాది అక్టోబర్ 11న రాత్రి జరిగిన ఈ ఘటనపై కేసు నమోదు చేసిన రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ పోలీసులు నిందితుడిని విచారించారు. ఈ విచారణలో కూలీ డబ్బుల విషయంలో వంద రూపాయల విషయంలో తలెత్తిన వివాదం వల్లనే దయాళ్‌పై దాడి చేసినట్లు మడివి సేత్రాం అంగీకరించగా కేసు పకడ్బందీగా విచారించిన అప్పటి ఖమ్మంరూరల్ సి.ఐ. సత్యనారాయణరెడ్డి ఛార్జిషీట్ న్యాయస్థానానికి సమర్పించారు. సకాలంలో నిందితుడికి శిక్షపడటంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ శంకర్, లైజనింగ్ ఎస్.ఐ. వెంకటేశ్వర్లు, కోర్టు డ్యూటీ ఆఫీసర్ రవికిశోర్, హోంగార్డు యూసుఫ్ కీలకంగా వ్యవహరించిన నేపథ్యంలో పోలీస్ కమిషనర్ విష్ణు యస్.వారియర్ వారిని అభినందించారు.




# ఏరియాలో పర్యటించిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్టు రిసెర్చ్ అధికారులు

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు30:*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో మంగళవారం ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్టు రిసెర్చ్ అధికారులు పర్యటించారు. తొలుత ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్టు రిసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సంస్థకు చెందిన అధికారులు మణుగూరు ఓసీని సందర్శించి పరిశీలించి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఏరియా వర్క్షాపు, స్టోర్స్, డంప్‌యార్డులులతో పాటు ఏరియాలో సీఎస్ఆర్ నిర్మాణ పనులు, ఆర్అండ్ఆర్‌లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తనిఖీ బృందం అధికారులు రామారావు, రాయచౌదరి, చంద్రశర్మ, డాక్టర్ శివకుమార్‌యాదవ్, డాక్టర్ డీకే, మణుగూరు ఓసీ



పీవో శ్రీనువాసచారి, ఏరియా అధికారులు రవీందర్, ఎస్. రమేష్, శ్రీనివాస్, రాజేశ్వరరావు, భాస్కర్, కిషన్‌రావు, అనిల్‌కుమార్, ఉషాశ్రీ, జె. శ్రీనివాస్, అవినాష్, ప్రవీణ్, ఆయా విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఏజీఎం ఎన్.వీ రావుకు ఘన సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు30:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా జీఎం కార్యాలయంలో ఏజీఎం (కార్పోరెట్) ఎన్.వీ రావును ఏరియా అధికారులు మంగళవారం ఘన సన్మానించారు. ఆయన ఈనెల పదవీవిరమణ పొందుతున్న సందర్భంగా ఏరియా అధికారులు పులగుచ్చం అందజేసి, శాలువాతో సన్మానించారు. రిక్రూట్మెంట్ సెల్(కార్పోరెట్) పర్సనల్ మేనేజర్ కె. అజయ్‌కుమార్, పర్సనల్ అధికారులు రామేశ్వరరావు, ఎండీ మదార్‌సాహెబ్, అవినిష్, నరేష్, పర్సనల్ డిపార్టుమెంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుర్నపల్లి హత్యకు తీవ్రంగా ఖండిస్తున్నాం

**-సీపీయం జిల్లా కార్యదర్శి కనకయ్య**

*చర్ల, ప్రభాతవార్త :*



చర్ల మండలం కుర్నపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్, సీపీయం కార్యకర్త ఇర్ప రాముడి హత్యను సీపీయం తీవ్రంగా ఖండిస్తుందని సీపీయం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఇర్ప రాముడు మృతదేహాన్ని భద్రాచలం ఏరియా హాస్పిటల్‌లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డా. మిడియం బాబురావు, మచ్చా వెంకటేశ్వర్లు, ఏ.జే. రమేష్, బ్రహ్మాచారి, సరియం కోటేశ్వరరావు, మండల కార్యదర్శి కారం నరేష్‌లతో సందర్శించి నివాళులు అర్పించారు. రాముడు కుటుంబానికి సంంతాపం తెలిపారు. ఇన్‌ఫార్మర్ నెపంతో రాముడుని మావోయిస్టులు హత్య చేయడం సరైంది కాదని, సీపీయం నాయకులు తెలిపారు. రాముడు మరణం ఆ కుటుంబానికి తీరని శోకం మిగిల్చిందని పేర్కొన్నారు. ప్రభుత్వం రాముడు భార్యకు ఉద్యోగం ఇవ్వడంతో పాటు కుటుంబానికి రూ.20లక్షల ఆర్ధిక సహాయం అందించాలని సీపీయం డిమాండ్ చేసింది. కుటుంబ సభ్యులను ఓదార్చిధైర్యం చెప్పారు. గ్రామంలో ప్రజలు ఐక్యంగా, ధైర్యంగా ఉండాలని, రాముడి కుటుంబానికి పార్టీతో పాటు ప్రజలు అండగా ఉండాలని కోరారు.

## మణుగూరు ఏరియా అంబేద్కర్ పార్కును పరిశీలించిన జీఎం వెంకటేశ్వరరెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు30:*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పార్కును సోమవారం రాత్రి ఏరియా జీఎం జి. వెంకటేశ్వరరెడ్డి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏరియా అధికారులు తరుచుగా పార్కును సందర్శించి ఆహ్లాదం పంచేలా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఎల్లప్పుడూ పార్కు పరిశుభ్రతను అందాన్ని కాపాడేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏస్వోటూ జీఎం డి. లలిత్‌కుమార్, ఏజీఎం(సివిల్) డి. వెంకటేశ్వర్లు, డీజీఎంలు నర్సిరెడ్డి, ఎస్. రమేష్, డివైఎస్ఈ రాజేంద్ర ప్రసాద్, ఈఈ ప్రవీణ్, ఫారెస్టు ఆఫీసర్ కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలి

**-మణుగూరు మండల, పట్టణ సీపీఐ నాయకులు**

*మణుగూరురూరల్, ప్రభాతవార్త, ఆగస్టు30:*




మణుగూరు మున్సిపాలిటీలో ట్యాంకర్ల ద్వారా గ్రామాలకు నీటి సరఫరా చేయాలని మణుగూరు మండల, పట్టణ సీపీఐ కార్యదర్శులు జంగం మోహన్‌రావు, దుర్గ్యాల సుధాకర్‌లుఅన్నారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో వారు విలేకర్లతో మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాలకు మూడు రోజులుగా మంచి నీరు రావడంలేదని, ప్రజలు అనేక ఇబ్బందులు పడతున్నారని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ పార్టీ నాయకులు సోందే కుటుంబరావు, దవరధం, సర్వర్, తోట రమేష్, అక్కి నర్సింహారావులు పాల్గొన్నారు.

## ప్రభుత్వభూమిలో అక్రమ కట్టడాలను అడ్డుకుంటాం

**-మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురిజాల గోపి**

*మణుగూరురూరల్, ప్రభాతవార్త, ఆగస్టు30:*



ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను అడ్డుకుంటామని మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గురిజాల గోపి అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని సమితిసింగారం గ్రామ పంచాయతీలోని కోర్టు పక్కన ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలను చేస్తున్నారని, ఇప్పటికే జేసీ, తహాసీల్దార్ దృష్టికి తీసుకెళ్లామని వెంటనే అక్రమ నిర్మాణంను నిలిపి వేయాలన్నారు. లేని పక్షంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని, అవసరమైతే కూల్చి వేస్తామన్నారు. ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కంపా రవి, యువజన నాయకులు పులిపాటి పాపారావు, సీనియర్ నాయకులు భూర్గుల నర్సయ్య, వాయిలాల నర్సయ్య షరీఫ్, కుంజా రమేష్, కిషన్‌నాయక్‌లు పాల్గొన్నారు.

## నేడు కొలువుదీరనున్న గణనాథులు

**- ముస్తాబైన మండపాలు**

**-మండలంలో ఉత్సవాలకు**

**ఏర్పాట్లు పూర్తి చేసిన కమిటీల నిర్వాహకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఆగస్టు30:*
మండలంలో వినాయక చవితి ఉత్సవాలను బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ నిర్వాహకులు, భక్తులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ప్రతి సందులోనూ వినాయక మండపాలను సిద్ధం చేసుకుని సుందరంగా తయారు చేసుకున్నారు. అందంగా ముస్తాబు అయిన మండపాల్లో బొజ్జగణపయ్యలు కొలువుదీరనున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా నిర్వహించే పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను, ప్రేక్షకులను ఎంతగానోఅలరించనున్నాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి ఉత్సవాలు జరిపేందుకు ఉత్సవ కమిటీల నిర్వహకులు ఏర్పాట్లు పూర్తి చేసుకున్నారు. ఇందుకు అవసరమైన అనుమతులను సైతం మణుగూరు పోలీస్ శాఖ అధికారుల నుంచి ఉత్సవ కమిటీల నిర్వహకులు తీసుకున్నారు.





## జేడీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టిగణపతి విగ్రహాలు పంపిణీ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*
పర్యావరణ సమతుల్యాంని దెబ్బతీసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల విడనాడి మట్టి గణపతికే జై కొట్టాలని జేడీఫౌండేషన్ సభ్యులు ప్రజలకు సూచించారు. ఈ మేరకు స్థానిక షిర్డి సాయిబాబా దేవస్థానం ప్రాంగరణంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో జేడీ ఫౌండేషన్ సభ్యులు, శిరిడి సాయిబాబా ట్రస్ట్ సభ్యులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జేడీ ఫౌండేషన్ కన్వీనర్ మురళీమోహన్‌కుమార్ మాట్లాడుతూ .. జేడీ



ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాద్రితో పాటు రెండు తెలుగు రాష్ట్రసల్లో అనేక చోట్ల ఉచిత విగ్రహాలు పంపిణీ చేయడం జరుగుతుందని, ప్రజలందరూ సామాజిక బాధ్యతగా పర్యావరణ హిత గణపతి నవరాత్రులు జరుపుకుని, ప్రకృతి పరిరక్షణకు చేయూతనివ్వాలని సూచించారు. ఈసందర్భంగా జేడీ ఫౌండేషన్ సభ్యురాలు హన్సి మాట్లాడుతూ .. జేడీ ఫౌండేషన్ భద్రాచలం ఆద్వర్యంలో 1000 మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని, అలాగే భద్రాచలంలో పలు స్వచ్ఛంద సంస్థలు వివిధ ప్రదేశాల్లో ఉచిత మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తున్నాయని, ప్రజలందరూ ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు కడాలి నాగరాజు, యూసుఫ్‌మియా, సునీత, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందు రెవెన్యూ డివిజన్, కొత్త మండలాల సాధన కమిటీ ఏర్పాటు

**- ఇల్లెందులో అఖిల పక్ష సమావేశం**

**- సాదన కమిటీ కన్వీనర్‌గా గుమ్మడి**



ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా, కొమరారం, బోడు, సుదిమళ్లలను కొత్త మండలాలను ఏర్పాటు చేయాలని చేస్తూ గత కొంత కాలంగా ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తున్న ఇల్లెందు అఖిలపక్ష రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఇల్లెందు పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష రాజకీయ పార్టీల జనరల్ బాడీ సమావేశంలో ఇల్లెందు రెవిన్యూ డివిజన్, కొత్త మండలాల సాధన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సాదన కమిటీ ఛైర్మన్‌గా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్స య్య, కన్వీనర్‌గా సీపీఎం ఇల్లెందు మండల కార్యదర్శి అబ్దుల్ నబి, కో కన్వీనర్లుగా ప్రతి పార్టీ నుంచి ఒకరిని ఎన్నిక చేశారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, ప్రజాపంథా పార్టీ రాష్ట్ర నాయకులు గుమ్మడి నర్స య్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్‌రావు, సీపీఎం సీనియర్ నాయకులు దేవులపల్లి యాకయ్య, సీపీఐ జిల్లా నాయకులు ఏపూరి బ్రహ్మం, టీఆర్ఎస్ నాయకులు పరుచూరి వెంకటేశ్వర్లు, టీడీపీ జిల్లా నాయకులు ముద్రగడ వంశీ, లేబర్ పార్టీ నాయకులు భట్టు శ్రీనివాస్, వైఎస్ఆర్‌టీపీ నాయకులు రాములు పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో భవిష్యత్ ఉద్యమ కార్యాచరణను రూపొందించారు. సమావేశంలో కాంగ్రెస్, టీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం, ప్రజాపంథా, టీడీపీ, లేబర్‌పార్టీ, వైఎస్ఆర్‌టీపీ, నాయకులు దళ్‌సింగ్‌నాయక్, చీమల వెంకటేశ్వర్లు, దేవరకొండ శంకర్, చంద్ర అరుణ, నాయిని రాజు, దొడ్డ డానియేల్, ఆర్.బోస్, పులి సైదులు, ఉడత ఐలయ్య, వజ్జా సురేష్, చందావత్ రమేష్, తాళ్లూరి కృష్ణ, ఆలేటి కిరణ్, మన్నెం మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మండలాల ఏర్పాటుకు ఆందోళన ఉదృతం

**– బోడు, కొమరారం, సుదిమళ్ల మండలాల ఏర్పాటుకు ఆందోళన– ఇల్లెందును రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలన్న డిమాండ్**

ఇల్లెందు, ప్రభాతవార్త : ఇల్లెందను రెవిన్యూ డివిజన్‌గా, టేకులపల్లి మండలంలోని బోడు, ఇల్లెందు మండలంలోని కొమరారం, సుదిమళ్లలను మండలాలుగా ఏర్పాటు చేయాలన్న ఆందోళన ఉదృతం అయింది. దీనిలో భాగాంగా ఇల్లెందు నియోజకవర్గంలోని పలు పార్టీలతో అఖిలపక్షం ఏర్పాటు చేశారు. ఇప్పటికే సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఇల్లెందు మండలంలోని కొమరారం, టేకులపల్లి మండలంలోని బోడు గ్రామాల్లో మంగళవారం బంద్‌కు పిలుపిచ్చింది. ఆయా గ్రామాల్లో బంద్ సంపూర్ణంగా జరిగింది. మండలాలుగా ఏర్పాటు చేసేందుకు అన్ని విధాలుగా అర్హత ఉన్నా, ప్రభుత్వం ఎందుకో వెనుకాడుతుందని స్థానికులు అంటున్నారు. పరిపాలనా సౌలభ్యం కోసం ఇప్పటికే పంచాయతీల ఏర్పాటు చేయగా, మండల వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తే ఇబ్బంది ఏంటని ప్రశ్నిస్తున్నారు. బోడు, కొమరారం మండలాల ఏర్పాటు కోసం ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఇప్పటికే అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి కూడా తెచ్చారు. ఆ మేరకు ప్రభుత్వం కూడా అన్ని విధాలుగా ఆయా శాఖల అధికారులతో వివరాలను కూడా సేకరించారు. అయినా మండలాల ఏర్పాటుకు ప్రభుత్వం ఎందుకో వెనుకంజ వేస్తుంది. ఇల్లెందు మున్సిపాలిటీని వదిలేస్తే, ఇల్లెందు మండలం అతి పెద్ద మండలంగా ఉంది. పాలనా పరంగా అధికారులకు కూడా ఇబ్బంది కరంగా మారింది. దానితోనే కొమరారంను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తితో పంచాయతీలు, ఎంపీటీసీలు, రెవిన్యూ గ్రామాల వివరాలను సేకరించి త్వరలోనే మండల ఏర్పాటు చేయబోతున్నారన్న కబురు వస్తున్న తరుణంలో నూతనంగా ప్రకటించిన మండలాల జాబితాలో ఆ పేరు లేక పోవడంతో ఆ ప్రాంత ప్రజలు నిరాశకు గురయ్యారు. ఇదే రీతిలో టేకులపల్లి మండలంలోని బోడు గ్రామాన్ని కూడా మండలంగా ప్రకటించాలని రాష్ట్ర విభజన నాటి నుంచి ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. బోడు మండలం ఏర్పడితే 12 పంచాయతీలు, ఐదు ఎంపీటీసీ స్థానాలు, మూడు రెవిన్యూ గ్రామాలతో పాటు సరిపడ జనాభా ఉందని ఆ ప్రాంత వాసులు అంటున్నారు. అదే రీతిలో ప్రతిపాదనలు కూడా మండల అధికారులు ప్రభుత్వానికి పంపారు. ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ కూడా సానుకూలంగా స్పందించి మండల ఏర్పాటుకు కృషి చేస్తూనే ఉన్నారు. ఇటీవల ప్రకటించిన 13 మండలాల జాబితాలో బోడుతో పాటు కొమరారం కూడా ఉంటుందని ఆశించి భంగపడ్డారు. ఇప్పటికే జిల్లా అధికారులు కూడా చేసిన ప్రతిపాధనలు రాష్ట్ర బాధ్యులు పూర్తి స్థాయిలో చూడలేదో ఏమో అన్న అనుమానం వస్తుంది. పూర్తి స్థాయిలో పరిశీలిస్తే బోడు, కొమరారం, సుదిమళ్ల మండలాలు ఏర్పాటు అయ్యేవి. ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన కూడా ప్రభుత్వ పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఇల్లెందు నియోజకవర్గానికి జిల్లాల విభజనలో తీవ్ర అన్యాయం జరిగింది. ఇల్లెందు మున్సిపాలిటీ, ఇల్లెందు మండలం, టేకులపల్లి మండలాలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉండగా, కామేపల్లి ఖమ్మం జిల్లాలోకి వెళ్లింది, ఇక గార్ల, బయ్యారం మండలాలు మహబూబాబాద్ జిల్లాలోకి వెళ్లి పోయాయి. పాలనా పరంగా స్థానిక ఎమ్మెల్యేకు కూడా ఇబ్బంది కరంగా మారింది. మూడు జిల్లాల అధికారులను సమన్వయం చేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఏ చిన్న విషయానికి కూడా ఆయా జిల్లా పాలనాధికారులకు తెలపాల్సిన పరిస్థితి వస్తుంది. ఇల్లెందు మున్సిపాలిటీతో పాటు, ఇల్లెందు మండలం, నూతనంగా ఏర్పాటు కాబోయే కొమరారం, బోడు, సుదిమళ్ల మండలాలతో పాటు, గుండాల, ఆళ్లపల్లి మండలాలను కలిపి రెవిన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. ప్రభుత్వ ఇకనైనా గుర్తించి ఇల్లెందును రెవిన్యూ డివిజన్‌గా, బోడు, కొమరారం, సుదిమళ్లలను మండలాలుగా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతో ఉంది.

# మహిళలపై ఆమ్ల దాడికి పాల్పడితే జీవిత ఖైదే : న్యాయమూర్తి ముఖేష్



ఇల్లెందు, ప్రభాతవార్త : మాహిళలపై రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయని ప్రత్యేకంగా ప్రేమను నిరాకరించారనే కారణంతో అమ్మాయిలపై ఆసిడ్ దాడులకు, అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని అమ్మాయిల రక్షణకు చట్టపరిధిలో అనేక అధికారాలు కల్పించడం జరిగిందని ఇల్లెందు న్యాయమూర్తి ముఖేష్ అన్నారు. ఇల్లెందు తెలంగాణ గిరిజన బాలికల జూనియర్ కళాశాలలో మంగళవారం జరిగిన న్యాయచైతన్య సదస్సులో ఆయన మాట్లాడారు. అమ్మాయిల రక్షణకు చట్టపరిధలో అనేక అధికారాలు కల్పించడం జరిగిందని, ఆసిడ్ విక్రయదారులపై అనేక ఆంక్షలు విధించడం జరిగిందన్నారు. యాసిడ్ కొనాలంటే ఎందుకు కొంటున్నారనే సరైన ఆధారం చూపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. మహిళలపై ఆమ్ల దాడికి పాల్పడితే జీవిత ఖైదు తప్పదని హెచ్చరించారు. న్యాయ చైతన్య సదస్సులో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు మహేష్, న్యాయవాదులు బాలకృష్ణ, నాగేశ్వరరరావు, ఉమామహేశ్వరరావు, అనిల్‌కుమార్, ఆరెం పాపారావు, కళాశాల ప్రిన్సిపాల్ షాజహాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆసరా పెన్షన్ లబ్దిదారులకు మంజూరు పత్రాలు, ఐడి కార్డులు పంపిణీ

కామేపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త: ఆసరా పథకం కింద మంజూరైన ఫించన్ల పత్రాలను, ఐడీ కార్డులను లబ్దిదారులకు సెప్టెంబర్ 1న కామేపల్లి రైతు వేదికలో మధ్యాహ్నం 2గంటలకు ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరుగుతుందని ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్ మంగళవారం తెలిపారు. మండలంలో నూతనంగా 1421మందికి పెన్షన్లు మంజూరై నట్లు తెలిపారు. లబ్దిదారులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.






## సమరయోధుల పాత్రపై విద్యార్థులకు అవగాహన



ఇల్లెందు, ప్రభాతవార్త : ఆజాది కా అమృత్ మహోత్సవ్ 52 వారాల పాటు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఇల్లెందు ఏరియాలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వాతంత్ర్య పోరాటంలో సమరయోధుల పాత్రపైవిద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు తిప్పర్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్దించి 75 ఏళ్లు పూర్తయిందని, ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో సమరయోధుల వీరోచిత పోరాటాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. దృశ్య రూపం దావ్రా జాతీయ ఉద్యమంలో సమరయోధులు పాల్గొన్న ముఖ్య సంఘటనలను ప్రదర్శించామని తెలిపారు.

## జీఎం కార్యాలయంలో మట్టి విగ్రహాల పంపిణీ



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం కార్యాలయంలో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో మంగళవారం మట్టి విగ్రహాలను ఏరియా ఎస్వోటూ జీఎం బండి వెంకటయ్య ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ సకల శుభాలనిచ్చే విజయ విఘ్నేశ్వరుడికి మన పురాణాలు, శాస్త్రాల ప్రకారం మట్టి విగ్రహాలనే వినాయక నవరాత్రి ఉత్సవాలలో పూజించాలని ఉందన్నారు. మట్టి విగ్రహాల పూజలతోనే పుణ్య ఫలం లభిస్తుందని, పండితులు పేర్కొన్నారని తెలిపారు. కావున ప్రతి కుటుంబం మట్టి వినాయక విగ్రహాలతో పూజ చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఏరియాలో వెయ్యికి పైగా మట్టి విగ్రహ్యాలను వినాయక చవితికి ప్రత్యేకంగా తెప్పించి కార్మిక వాడల్లో, పట్టణంలోని వివిధ స్థలాల్లో పంపిణీ చేశామని తెలిపారు. కార్యక్రమంలో ఏజీఎం జి.ప్రభాకరరావు, పర్యావరణ అధికారి ధనుంజయరెడ్డి, అధికారులు బండి సత్యనారాయణ, వెంకటరామచంద్ర, అంజిరెడ్డి, సాయిస్వరూప్, ఎస్.రంగనాథ్, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించాలని ప్రదర్శన



ఇల్లెందు, ప్రభాతవార్త : సింగరేణి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు మట్టి విగ్రహాల ప్రతిమలను పూజిద్దాం, పర్యావరణ పరిరక్షణ చేద్దామంటూ మంగళవారం పట్టణంలో జేకే కాలనీ నుంచి జగదాంబ సెంటర్ వరకు ప్రదర్శన నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు తిప్పర్తి వెంకటేశ్వర్లు మాట్లాడు తూ ప్రతి ఒక్కరూ పర్యావరణ రక్షణ బాధ్యతగా తీసుకొని నీటి కాలుష్యం, వాయు కాలుష్యం కాకుండా మట్టి విగ్రహాలను పూజా కార్యక్రమాల్లోగణపతి మండపాల్లో నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో నరసమ్మ, బొద్దుల శ్రీనివాసరావు, సురేష్, సుదాకర్, సీతామాలక్ష్మి, లక్ష్మినారాయణ, వీరభద్రం, రవీందర్, ఎ.శ్రీనివాసరావు, ఎం.వెంకటేశ్వర్లు, విష్ణుప్రియ, ధనలక్ష్మి, పద్మావతి, ఉషా, సతీష్,మంతు పాల్గొన్నారు.

# సత్ ఫలితాలు ఇస్తున్న సాధన!!




**ఆసక్తి చూపుతున్న విద్యార్థులు: కృష్ణ కుమారి (గణిత ఉపాధ్యాయురాలు)**

**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:** విద్యా వ్యవస్థలో నూతనంగా జరుగుతున్న ఆవిష్కరణలతో పాటు పెరుగుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడుకుంటూ రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణా సంస్థ ఇప్పటికే ఎన్నో మార్పు చేర్పులు చేసుకుంటూ వచ్చింది. ఈ దశలోనే ఈ ఏడాది పాఠ్యపుస్తకాల పంపిణీ కూడా 2 విడతలుగా పార్ట్ఎ, పార్ట్బి రూపాలుగా ముద్రించడం పంపిణీ చేయడం జరిగింది. పాఠ్యపుస్తకాల లోని అంశాలను, అభ్యసించాల్సిన విషయవారి తరగతులను పాఠ్యపుస్తకాల్లో ముద్రించేందుకు వాటి ద్వారా బోధన మరియు విద్య నేర్చుకొనుట సులభ తరం అయ్యేందుకు ఎన్నో ఆవిష్కరణలు జరుగుతూనే ఉన్నాయి. కాని ఐటిడిఎ భద్రాచలం ప్రాజెక్ట్ అధికారి పి గౌతమ్ ఓ నూతన ఆవిష్కారానికి శ్రీకారం చుట్టారు. కరోనా విపత్కర పరిస్థితులలో విద్యార్థులు పాఠశాలకు, విద్యకు దూరమైన నేపధ్యంలో ఈ ప్రాజెక్ట్ అధికారికి వచ్చిన విన్నూత్న ఆలోచన సత్ఫలితాలను సాధించే దిశగా నడుస్తోంది. అదే తెలుగు భాష ఆంగ్లం, గణితంలోనే కనీస సామర్థ్యాల లేమిని అధికమించేందుకు రూపొందించబడినదే "సాధన" వర్క్బుక్. ప్రాథమిక స్థాయి మొదలు కొని కనీస స్థాయి వరకూ నేర్చుకోవాల్సిన అతి కీలకమైన అంశాలను పరిగణలోకి తీసుకొని తెలుగు భాషలో 18 కనీస సామర్థ్యాలు, ఆంగ్ల ప్రావిణ్యానికి సంబంధించిన మరో 10 సామర్థ్యాలు వీటితో పాటు గణితానికి 18 కనీస సామర్థ్యాలను ఎంపిక చేసుకొని సాధన నిరంతరం అనే నినాదంతో సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 12మంది సభ్యుల బృందంచే రూపొందించబడిన ఈ పుస్తకం విద్యార్థులలో నూతన ఆసక్తిని కలిగించేలా ఉందని స్వీయ అభ్యాసంతో పాటు ప్రాథమిక సామర్థ్యాల నిర్మాణానికి, కృత్యాధార అభ్యసన పద్ధతికి మంచి కరదీపికగా ఉందని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గిరిజన సంక్షేమ శాఖ ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో రూపొందించబడిన పుస్తకాలు ఇప్పటికే ఐటిడిఎ పరిదిలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల్లో బోధన నిర్వహిస్తున్నారు. ఈ పుస్తకాల రూపకల్పన వాటి ద్వారా సత్ఫలితాలు సాధించవచ్చునన్న ఆలోచనతో స్థానిక సంస్థలైన ప్రాథవిఎకోన్నత, ఉన్నత పాఠశాలలో, కస్తూరిభా విద్యాలయాల్లో 6 నుండి 9వ తరగతి వరకూ విద్యను అభ్యసిస్తున్న 56వేల మంది విద్యార్థులందరికి ఈ పుస్తకాలను పంపిణీ చేశారు.

**వర్క్బుక్ ఆకర్షణీయంగా ఉంది: పి తేజశ్రీ (6వ తరగతి)**



ఐటిడిఎ ద్వారా అందించిన నూతన వర్క్బుక్ లోని అంశాలను నేర్చుకోవడం చాలా ఆకర్షణీయంగా ఉందని ఆశ్రమ పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని పి తేజశ్రీ అంటుంది. పుస్తకాలలో బొమ్మలతో కూడిన పాఠ్యాంశాలు ఆంగ్ల, గణిత విషయాలు నేర్చుకునేందుకు ఆసక్తిని కలగజేసేలా ఉన్నాయి.



ఈ ఏడాది ఐటిడిఎ ద్వారా రూపొందించబడిన ఈ సాధన వర్క్బుక్ ద్వారా విద్య నేర్చు కొనుటకు విద్యార్థులు ఎంతో ఆసక్తి చూపు తున్నారని, ప్రాథమిక స్థాయిలో నేర్చుకున్న అంశాలను పునరావృతం చేస్తూ మంచి విద్యను అభ్యసిం చే విధంగా ఈ పుస్తకాన్ని రూపొం దించడం అభినందనీయమని గణిత ఉపాధ్యాయురాలు కృష్ణ కుమారి తెలిపారు.

**విద్యార్థులందరికి అందిస్తే బాగుంటుంది: తాటి శ్రీనివాసరావు(కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు)**



సాధన నిరంతరం అనే నినాదంతో రూపొందించబడిన ఈ వర్క్ బుక్ విద్యార్థులందరికి అందిస్తే బాగుంటుందని కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు తాటి శ్రీనివాస రావు పేర్కొన్నారు. 3వ తరగతి నుండి 10వ తరగతి వరకూ ఇప్పటికే ఐటిడిఎ పాఠశాలల్లో వర్క్బుక్స్ వినియోగిస్తున్నారని అదే విధంగా అన్ని పాఠశాలల్లో ఆ వర్క్బుక్లను వినియోగించుకునేలా ఉంటే ఫలితాల సాధన సులభతరం కావడంతో పాటు విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలపై పట్టు లభించినట్లవుతుంది.




## భక్తాంజనేయ స్వామి గుడి వద్ద మట్టి విగ్రహాలు పంపిణీ



**దమ్మపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మందలపల్లి భక్తాంజనేయ స్వామి దేవాలయం వద్ద మంగళవారం మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. వినాయకచవితి పర్వదినాన్ని పురస్కరించుకొని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే చవితి వేడుక పురస్కరించుకొని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. ప్రతీ ఒక్కరూ మట్టి విగ్రహాలను వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు తోడ్పాటు అందించాలని కోరారు.

## మట్టి గణపతిని పూజించుదాం



**అశ్వారావుపేట అర్బన్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** వినాయక చవితి పురస్కరించుకొని మట్టి గణపతిని పూజించి పర్యావరణ పరిరక్షణకు మనవంతు కృషిచేద్దామని అశ్వారావుపేట సిఐ బాలకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని వినాయకపురం పెట్రోల్ బంక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మట్టిగణపతి విగ్రహాల పంపిణీకి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన పలువురికి విగ్రహాలను, వ్రత పుస్తకాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ మట్టి వినాయకులనే ప్రతిష్ఠించాలని, పర్యావరణాన్ని సంరక్షించాలని అన్నారు. వినాయక చవితి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యుడు బిర్రం వెంకటేశ్వరావు, ఉప్పల మురళి, పెట్రోల్ బంక్ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిడి నాగేంద్రమ్మకు ఘన సన్మానం



**దమ్మపేట, ప్రభాతవార్త:** అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న పిడి నాగేంద్రమ్మను మంగళవారం పాఠశాలలో ఘనంగా సత్కరించారు. నాగేంద్రమ్మకు ఇటీవల రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్లో 100మీటర్ల పరుగుపందెంలో ప్రథమ స్థానం లభించింది. అంతే కాకుండా జాతీయ స్థాయి పోటీలకు ఎంపికఅయ్యారు. ఈ నేపధ్యంలో సిబ్బంది ఆమెను శాలువాలతో సత్కరించి అభినందించారు. ప్రధానోపాధ్యాయుడు తోలెం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యాయామ విద్యలో విద్యార్థులకు మెలుకవలు నేర్పుతూ తాను జాతీయ స్థాయి మాస్టర్ గేమ్స్కు ఎంపిక కావడం సంతోషకరంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమణ, సంధ్యారాణి, రత్న, వీరభద్రం, సురేష్, దేవి, లత, భారతి, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## పొంగులేటి యూత్ ఆధ్వర్యంలో మట్టిగణపతి విగ్రహాల పంపిణీ



**దమ్మపేట రూరల్ ,ఆగస్టు30 ప్రభాతవార్త :** వినాయక చవితి ని నేడు వైభవంగా జరుపుకునే క్రమంలో స్థానిక పొంగులేటి యూత్ ఆధ్వర్యంలో భక్తులకు గణపతి మట్టి విగ్రహాలను యస్సై శ్రావణ్కుమార్ చేత మంగళవారం పంపిణీ చేశారు. మండల యూత్ నాయకులు చామర్తి గోపీశాస్త్రి, ఈశ్వరప్రగడ నాగభూషణ్ శ్రీకారం చుట్టారు. ఎస్ఐ శ్రావణ్కుమార్ ,ముస్లిం వ్యక్తి అబ్దుల్ జిన్నాకు మట్టి విగ్రహాన్ని అందించి, మతసామరస్యాలకు నిదర్శనంగా ఉండాలని సూచించారు. యువత ముందుకువచ్చి మట్టి విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేయడం మంచి ఆలోచన అన్నారు. గ్రామాల కూడళ్ళ వద్ద కూడా ప్లాస్టర్ ఆఫ్ పారీస్ తో చేసినవి కాకుండా మట్టితో చేసినవైతే పర్యావరణాన్ని కాపాడవచ్చునన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, ఉపసర్పంచ్ దారా యుగంధర్, గుడిమెట్ల ముక్తేశ్వరరావు, చిన్నశెట్టి యుగంధర్, జెట్టి వెంకట్, బొల్లికొండ ప్రభాకర్, గంగరాజు, అబ్దుల్ జిన్నా, యస్కే లాలు,తదితరులు ఉన్నారు.

## 12వ రోజు కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** మండలంలోని గోదావరి వదర బాధిత గ్రామాలను పోలవరం ముంపు గ్రామాలుగా గుర్తించి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలని, లేదా పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేయాలని, సాగుతున్న నిరవధిక రిలే నిరాహార దీక్షలు మంగళవారంకు 12 రోజులకు చేరుకున్నాయి. నేడు దీక్షల్లో పాల్గొన్న హిందూ, ముస్లిం మహిళలు, పురుషులు మాజీ ఎమ్మెల్యే సతీమణి కుంజా వెంకటరమణ, మహిసాక్షి రామతులసి, కనసాని గోవిందమ్మ, చిన్న మానిక్యమ్మ, ఎస్కే గౌస్భేగం, శాంకూరి వెంకటేశ్వరరావు, ఎస్కే రహిమున్నీసా, ఎస్డీ అభిబ్సాలే, ఎండీ.అబ్దుల్నహీం, మున్నా, ఎస్కే ముజీబ్, ముకిబ్, తోక లక్ష్మయ్య, ఎస్కే ఖాజా, ఎస్కే దరియబి, ఎం.ఏ.షంషాద్, ఎస్కే నవాబి, జుపాటి నరసింహా, దీక్షా శిభిరాన్ని సందర్శించారు. ఈ దీక్షలో పాల్గొన్న వారికి పలువురు సంఘీభావం ప్రకటించారు.

## చిలకలగండి హుండీ ఆదాయం లెక్కింపు



**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వినాయకపురం గ్రామ సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయానికి సంబంధించిన హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించడం జరిగింది. కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి బెయిల్సింగ్ ఆద్వర్యంలో 14.06.2022 నుండి 30.08.2022 వరకూ హుండీలో వచ్చిన ఆదాయాన్ని లెక్కించారు. కాగా హుండీ ఆదాయం రూ.90,010లు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి సూర్యప్రకాష్, విబివికె ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ వి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాల పంపిణీ




**అశ్వారావుపేట రూరల్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** అశ్వారావుపేట వాసవిక్లబ్ ఆధ్వర్యంలో వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. మంగళవారం స్థానిక ప్రధాన సెంటర్లో వాసవిక్లబ్ అధ్యక్షులు శీమకుర్తి సుబ్బారావు ఆధ్వర్యంలో, లయన్స్క్లబ్ అధ్యక్షులు కంచర్ల భాస్కరరావుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈకార్యక్రమానికి సిఐ బాలకృష్ణ పాల్గొన్నారు. అనంతరం ఆయన చేతుల మీదుగా గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపు జరుపుకునే వినాయకచవితి విఘ్నేశ్వరపూజ పురస్కరించుకొని పర్యావరక్ష పరిరక్షణలో భాగంగా మట్టివిగ్రహాలను తయారు చేసి పంచడం సంతోషకరమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో భోగవల్లి రాంబాబు, కొణిజర్ల ఉమామహేశ్వరావు, ప్రసాద్, యుఎస్ ప్రకాషరావు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా ప్రెస్క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లక్ష్మిగణపతి ఆలయం వద్ద మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు.

# నిరంతర ప్రక్రియగా ఆసరా పెన్షన్ల పంపిణీ



**కారేపల్లి, ఆగష్టు 30, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం నిరంతర ప్రక్రియగా ఆసరా పెన్షన్ల పంపిణీ కొనసాగిస్తుందని శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ అన్నారు. మంగళవారం పాటిమీద గుంపులో 6 పంచాయతీలకు ఆసరా పెన్షన్ల కార్డుల పంపిణీని ప్రారంభించారు. చీమలపాడు, గేటురేలకాయలపల్లి, నానునగర్‌తండా, జైత్రాం తండా, బోటితండా, పాటిమీద గుంపు గ్రామాలలో 300 మందికిపైగా లబ్దిదారులకు ఆసరా పెన్షన్ల కార్డులను అందజేసారు. రాష్ట్రంలో సిఎం కెసిఆర్ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు పార్టీలకు అతీతంగా పారదర్శక పరిపాలనను కొనసాగిస్తున్నట్లు చెప్పారు ఆసరా పెన్షన్లతో వృద్ధుల ఆత్మగౌరవాన్ని పెంచిన ఘనత సిఎంకే దక్కుతుందన్నారు భారతదేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో పలు సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయన్నారు సాగునీటి ప్రాజెక్టులను ఏర్పాటుచేసి లక్షలాది ఎకరాలలో వరి ధాన్యం పండిస్తున్నారన్నారు నియోజకవర్గంలో ఇప్పటికే రూ. 50 కోట్లకు పైగా నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామన్నారు త్వరలో ప్రతి మండలానికి అభివృద్ధి నిదులు కేటాయిస్తూ పెండింగ్ పనులు పూర్తి చేస్తామన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న సిఎం కెసిఆర్‌ను అధికారంలోకి తీసుకరావాలని అన్నారు. మండలంలో అన్ని పంచాయతీలలో నూతనంగా మంజూరైన 1867 మంది లబ్దిదారులకు కారు ్డలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్‌నాయక్, ఎంపిపి మాలోతు శకుంతల, వైస్‌ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, ఎంపిటిసి పెద్దబోయిన ఉమాశంకర్, ధర్మసోతు శంకర్, తెరాస ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న,. సర్పంచ్‌లు మాలోతు కిషోర్, దర్మసోతు మౌనిక, మాలోతు రాంజీ, సక్రాం, లక్ష్మణ్, బానోతు కుమార్, పంచాయతీ కార్యదర్శులు సంతోష్, సురేష్, ప్రవీణ్, ఏకలక్ష్మి, గౌతమి, రాజు, విజయ్‌కుమార్, తెరాస యూత్ నాయకులు అజ్మీర యుగందర్, సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షురాలు పి నిర్మల, సొసైటీ డైరక్టర్ ఎ అయిలయ్య, దిశ కమిటి సభ్యులు బి కుమార్, వాంకుడోతు నరేష్, కో ఆప్షన్ హనీఫ్, మైనార్టీ అధ్యక్షులు షేక్ మజీద్‌పాషా, బిసి సంఘ అధ్యక్షులు పిల్లి వెంకటేశ్వర్లు, బిందె రమేష్, రాంకిషోర్, జర్పుల దోని, బానోతు వీరన్న (చక్రం), తోగర శ్రీను పాల్గొన్నారు.




## మట్టి ప్రతిమే పర్యావరణ హితం



**కారేపల్లి, ఆగష్టు 30, ప్రభాతవార్త**

వినాయక చవితి సందర్భంగా ప్రజలు తమ ఆరాధ్యదైవమైన గణేష్ మహారాజ్‌ను మట్టి ప్రతిమే పర్యావరణం హితంగా భావించాలని శాసనసబ్యులు లావుడ్యా రాములునాయక్ అన్నారు. కారేపల్లి క్రాస్‌రోడ్ వద్ద మంగళవారం తెరాస యువజన నాయకుడు అజ్మీర యుగందర్ ఆద్వర్యంలో మట్టి విగ్రహాలను ఉచిత పంపిణీని ఆయన ప్రారంభించారు. మట్టితో తయారుచేసిన గణేష్‌విగ్రహాలను పూజించడం మంటపాలను అలంకరించటానికి కేవలం పువ్వులు తాజా వస్తువులను ఉపయోగించాలన్నారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పిల్లలకు బుక్స్, దుప్పట్లు పంపిణీ



**వైరా, ఆగస్ట్30, ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలో గల నాల్గో వార్డులో ఉన్నటువంటి ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహం నందు పిల్లలకు బుక్స్, దుప్పట్లు వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ పంపిణీ చేశారు. అదేవిధంగా హాస్టల్ వసతులు సౌకర్యంగా ఉన్నాయా, లేదా అని పిల్లలతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్‌లు, మున్సిపాల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మట్టి విగ్రహాల పంపిణీ

**వైరా, ఆగస్ట్30, ప్రభాతవార్త:**



వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా వైరా పుర ప్రజల ఇంటిలో వినాయకుడిని పూజించడానికి అనుకూలంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి విగ్రహాల వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ పురపాలక సంఘ కార్యాలయం నందు పంపిణీ ప్రారంభించారు. సుమారు 500 విగ్రహాలను అన్ని వార్డుల్లో గౌరవ కౌన్సిలర్ ద్వారా పంపిణీ చేయుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చైర్‌పర్సన్ తెలిపారు. వీధుల్లో కూడా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకొని పర్యావరణ పరిరక్షణకు పాటుపడాల్సిందిగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కౌన్సిలర్ చల్లగొండ్ల నాగేశ్వరరావు, ఇమ్మడి రామారావు, కోఆప్షన్ సభ్యులు అప్పం సురేష్, నూకల అన్నపూర్ణ, దార్న రాజశేఖర్, సూర్యదేవర శ్రీధర్, ఫణితి సైదులు, పురపాలక ఏఈ అనిత, టిపివో భాస్కర్, మెప్మా ఆర్‌పిలు బుడిగి సునీత, పురపాలక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం





**కారేపల్లి, ఆగష్టు 30, ప్రభాతవార్త**

గురుకుల పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెరాస ప్రభుత్వం విద్యకు అధిక ప్రాదాన్యత ఇస్తుందని శాసనసబ్యులు లావుడ్యా రాములునాయక్ అన్నారు గాందీనగర్‌లో గల తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసారు కళాశాలలో విద్యార్దులు నివసిస్తున్న హాస్టల్ గదుల్లో డార్మెటరీ , వంట గది స్టోర్‌రూం బోజన శాలను పరిశీలించారు. పలువురు విద్యార్దులతో హాస్టల్‌లో గల సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ సిబ ్బందితో మాట్లాడి విద్యార్దులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జాగ్రత్తగా చూసుకోవాలని ఆదేశించారు. కళాశాలకు క్రీడాస్థలం , ప్రహరీ అదనపు గదుల విషయమై అధికారులతో మాట్లాడి నిదులు మంజూరీ అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఐటిడిఎ అధికారులతో ఎంఎల్‌ఏ ఫోన్ ద్వారా మాట్లాడారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల గామయ్య, కోమట్ల గూడెం సర్పంచ్ బెజ్జా రాము, జడ్పిటిసి వాంకుడోతు జగన్, వైస్ ఎంపిపి రావూరి శ్రీనివాసరావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, బత్తుల శ్రీనివాసరావు, అడ్డగోడ అయిలయ్య, ఎంపిటిసి ఉమాశంకర్ పాల్గొన్నారు

## 64 కుటుంబాలకు 10వేల చొప్పున కందాళ సహాయం

**ఖమ్మంరూరల్ ఆగష్టు 30 ప్రభాతవార్త**



పాలేరు నియోజకవర్గం ఖమ్మంరూరల్ మండలంలోని ఆరెకోడుతండాకు చెందిన బాణోత్ సరోజ, గుగులోత్ బోడియా, కాచిరాజు గూడెం కూరాకుల సైదమ్మ, రేగులతండా గుగులోత్ మంగ్య, తనగంపాడు తమ్మన బోయిన భద్రయ్య, మంగమ్మ, చల్లా లక్ష్మణ్, గూడూరుపాడు చందనబోయిన సీతమ్మ, మార్తి రామస్వామి, ఎం.వి.పాలెం దాచేపల్లి సత్యనారాయణ, కుసు పొన్నమ్మ, గుర్రం పద్మ, పుట్టబంతి పెంటయ్య, ఏపూరి చిన్న వెంకమ్మ, దమ్మాలపాటి భాయమ్మ, గోళ్ల పుల్లయ్య, రోషన నాగరాజు, మాదాల చిన్న నాగేశ్వరరావులతో పాటు ఇటీవల వివిధ కారణాలతో మండలంలోని వివిధ గ్రామాల్లో మృతిచెందిన 64 మంది యొక్క కుటుంబసభ్యులకు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి సతీమణి కందాళ విజయమ్మ ఆర్ధిక సహాయాన్ని అందజేశారు. మృతిచెందిన వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రతి కుటుంబానికి రూ.10వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ వై.వరప్రసాద్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు, మండల నాయకులు నల్లపునేని భాస్కర్‌రావు, సుడా డైరెక్టర్ గూడ సంజీవరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలి: ఎమ్మెల్యే

**వైరా, ఆగస్ట్30, ప్రభాతవార్త:**



వినాయక చవితి పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ తెలిపారు. నవరాత్రి ఉత్సవాల అన్ని రోజులు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించి ఏకదంతుడిని ప్రసన్నం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. రాబోవు రోజుల్లో ఎటువంటి విఘ్నాలు కలగకుండా ప్రజలందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని గణేషున్ని ప్రార్ధిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎటువంటి ఆశ్లీలతకు తావు లేకుండా వినాయక నవరాత్రులను సంప్రదాయ రీతిలో నిర్వహించుకొని ఐక్యత చాటాలన్నారు. కులమతాలకతీతంగా ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

## తహాశీల్దార్‌గా జి శిరీష

**ముదిగొండ, ఆగస్టు 30, ప్రభాతవార్త :**

ముదిగొండ మండలతహాశీల్దార్‌గా విధులు నిర్వహించిన తుమ్మటి శ్రీనివాస్ గత రెండు నెలల నుంచికలెక్టరేట్‌లో ఎన్నికల సెల్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న సంగతి విధితమే, డిప్యూటీ తహాశీల్దార్‌గా ఉన్న దామోదర్‌ను తాత్కాలిక తహాశీల్దార్‌గా నియమించారు. మంగళవారం కలెక్టర్ జి శిరీషను ముదిగొండ తహాశీల్దార్‌గా నియమిసూనత ఉత్తర్వులు జారీచేశారు. ఈమె గతంలో ముదిగొండ డిప్యూటీ తహాశీల్దార్‌గా విధులు నిర్వహించారు. కూసుమంచిలో కొన్ని రోజులు విధులు నిర్వహించి తదుపరి కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహించినట్టుగా సమాచారం.

## నవోదయ అధ్యాపకునికి ఘనసన్మానం

**కూసుమంచి ఆగష్టు 30 ప్రభాతవార్త**

మండలంలోని పాలేరు జవహర్ నవోదయ విద్యాలయం నుండి వరంగల్ నవోదయ విద్యాలయానికి బదిలీపై వెళ్తున్న ఆర్ట్స్ అండ్ పెయింట్స్ టీచర్ సురేష్‌కుమార్‌ను విద్యాలయ ప్రధానోపాధ్యాయుడు ఎ.చంద్రబాబు ఘనంగా సన్మానించారు. సురేష్‌కుమార్ విద్యాలయానికి 26 సంవత్సరాలు సేవలు అందించటం గొప్ప విషయమన్నారు. ఆయన విద్యాలయానికి చేసిన సేవలను గుర్తించి ప్రధానాచార్యులు, విద్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించారు. వీరితో పాటు విద్యార్థినీ విద్యార్థులు కూడా తమ ప్రియమైన ఉపాధ్యాయుడు బదిలీపై వెళ్తున్నందుకు విచారం వ్యక్తం చేశారు. విద్యార్థులు కూడా ఘనమైన సన్మానం చేశారు.

## 13వ వార్డులో మట్టి వినాయక విగ్రహాలు పంపిణీ

**వైరా, ఆగస్ట్30, ప్రభాతవార్త:**



13వ వార్డు గాంధి నగర్ లోని మహిళలకు, భక్తులకు మట్టి వినాయక విగ్రహాలను మంగళవారం వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఊరుకొండ శ్రీనివాసరావు, కొమిరిశెట్టి శ్రీధర్, గోపిశెట్టి నర్సింహారావు, వెలిశెట్టి రవికుమార్, నర్సింహారావు, చేదే సుధాకర్, మటుకుల హైమా ప్రసాద్, ముటుకుల రాజేశ్వరరావు, వెలిశెట్టి ఉపేందర్, గ్రామదీపిక దుర్గాభవాని, స్టార్ రంగారావు, కాసాని సురేష్, సర్వేయర్ మురళి, మహిళామణులు పాల్గొన్నారు.

## మట్టి వినాయకుని పూజిద్దాం: డాక్టర్ కాపా

**వైరా, ఆగస్ట్30, ప్రభాతవార్త:** నవరాత్రి ఉత్సవాలను ప్రజలందరూ శాంతియుతంగా జరుపుకోవాలని ప్రతిఒక్కరూ మట్టి వినాయక ప్రతిమలతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని ఫాస్ట్ జిల్లా గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. విఘ్నాలన్నింటిని తొలగించే అన్ని శాస్త్రాలకు ఆది గురువు అయిన గణేశుని మనమందరం భక్తిశ్రద్ధలతో కొలుస్తామని ఆరాధిస్తామని పేర్కొన్నారు. ప్రజలందరికీ హృదయపూర్వక వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆర్యవైశ్య, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో 1200 మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ



*సత్తుపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త:*

గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సత్తుపల్లి పట్టణంలోని రామాయలంలో సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి పి.అరుణ కుమారి చేతుల మీదుగా 1200 విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ గణపతి నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా పాస్టర్ ఆఫ్ పాలిస్ విగ్రహాలు వాడటం వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని, గణపతి మట్టి విగ్రహాలను పూజిస్తే పర్యావరణ పరిరక్షణతో పాటు కాలుష్యాన్ని నివారించవచ్చని అన్నారు. ప్రతి ఏటా వాసవి, ఆర్యవైశ్య సంఘం వారు ప్రతి ఏడాది ప్రజలకు ఉచితంగా మట్టివవిగ్రహాలను పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈ ఏడాది కూడా ముందుకు వచ్చి ప్రజలకు మట్టి విగ్రహాలను పంపిణీ చేయడం అభినందనీయమని జడ్జి అరుణ కుమారి అభినందించారు. అనంతరం సీనియర్ సివిల్ జడ్జి అరుణ కుమారిని వాసవి మరియు ఆర్యవైశ్య సంఘాలు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, వాసవి గణపతి ఉత్సవ కమిటీ చైర్మన్ సోమిశెట్టి శ్రీధర్, వాసవి క్లబ్ సత్తుపల్లి గ్రేటర్ అధ్యక్షులు అత్తులూరి పురుషోత్తమరావు, ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు వనమావాసు, ఆర్యవైశ్య సంఘం సత్తుపల్లి పట్టణ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, వాసవి క్లబ్ డిస్ట్రిక్ మాజీ గవర్నర్ పొలిశెట్టి శివకుమార్, ఆర్యవైశ్య సంఘం ప్రముఖులు వందనపు సత్యనారాయణ, గుండు ఉమామహేశ్వరరావు, గుండు శ్రీనివాసరావు, గోళ్ల వినయ్ కుమార్, మల్లూరు దిలీప్, మల్లూరు మోహన్, చిట్లూరి గుప్తా తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ విద్యార్థులకు నగదు బహుమతి



*సత్తుపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త:*

ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ సంవత్సరం, 10వ తరగతి వార్షికోత్సవ పరీక్షలలో యోజకవర్గానికి చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినందుకుగాను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య విద్యార్థులకు నాడు నగదు బహుమతిని ప్రకటించారు. అట్టి నగదు బహుమతిని కొకొక్క విద్యార్థికి రూ. 20 వేలు చొప్పున, ఐదుగురికి రూ. 100,000 నగదును అందజేశారు. తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో సత్తుపల్లి నియోజకవర్గంలోలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హెచ్‌సీసీ విభాగంలో 489/500 స్టేట్ ఫస్ట్ ర్యాంకు మార్కులు సాధించింది. సత్తుపల్లి గాయత్రి జూనియర్ కళాశాల విద్యార్థిని శ్రనిజ సీఈసీ విభాగంలో 492/500 మార్కులు సాధించి స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించింది. వాణి జూనియర్ కళాశాల విద్యార్థిని కుసుమ ఎంపీసీ విభాగంలో 467/470 మార్కులతో స్టేట్ సెకండ్ ర్యాంకు సాధించింది. గురుకుల కళాశాల విద్యార్థి ఐ. రేణుక ఎంపీసీ విభాగంలో స్టేట్ థర్డ్ ర్యాంకు, పదోతరగతి వార్షిక పరీక్షలలో సత్తుపల్లి బాలికల కళాశాల విద్యార్థిని ఎస్. అఖిల 10/ 10 గ్రేడ్ మార్కులు సాధించింది. విద్యార్థుల ను ఎమ్మెల్యే సండ్ర సన్మానించి నాడు అభినందనలను తెలియజేసి అట్టి బహుమతులను క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

## పెరటికోళ్ల పెంపకం ఉత్తమం



*సారపాక, ప్రభాతవార్త :*

గ్రామీణ ప్రాంత రైతులు తమ ఆదాయం పెరగడానికి మరియు ఆరోగ్య పరిరక్షణ కొరకు, మంచి పౌషకాహారాన్ని అందించడానికి పెరటికోళ్ళ పెంపకమే మార్గమని జిల్లా పశువైద్య మరియు పశుసంవర్ధక శాఖాధికారి డా.పురంధర్ అన్నారు. మంగళవారం సారపాక పరిధిలోని శ్రీరాంపురం, కొత్తకాలనీలో పెరటికోళ్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పెరటికోళ్ళ (రాజశ్రీ) పంపిణీ కార్యక్రమం పీ.వీ.నర్సింహారావు, పశువైద్య కళాశాల పశుపరిశోధన కేంద్రం మామునూరు సౌజన్యంలో ట్రైబల్ సబ్‌ప్లాన్ క్రింద రాజశ్రీ పెరటికోళ్ళ యూనిట్లను ఉచితంగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. లబ్ధిదారులను ఉద్దేశించి విశ్వవిద్యాల సీనియర్ శాస్త్రవేత డా.హనుమంతరావు ప్రసంగిస్తూ పెరటికోళ్ళ పెంపకం వలన లాభాలు, పెంపకంలోకి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. అదేవిధంగా మార్కెట్ కమిటీ చైర్మన్ పొడియం ముత్యాలమ్మ బూర్గంపహాడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి మిగతా ట్రైబల్ గ్రామాలకు కూడా ఈ యూనిట్లను అందించాలని యూనివర్సిటీని కోరారు.ఈ కార్యక్రమంలో డా.జగదీష్, డా.ఠాగూర్, డా.యం.రవీందర్, చంద్రయ్య పాల్గొన్నారు.

## పౌర హక్కులకు ఆటంకం కలిగితే ఫిర్యాదు చేయండి



*కల్లూరు, ఆగస్టు 30, ప్రభాతవార్త*

పట్టణం, పల్లెల్లో పౌర హక్కులకు భంగం కలిగితే అధికారులకు ఫిర్యాదు చేయాలని తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ తెలిపారు. కల్లూరు మండల పరిధిలోని చిన్నకోరుకొండి గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మంగళవారం సర్పంచ్ నామా రాధమ్మ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో తహశీల్దార్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు వారి హక్కులను బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని, వారి నివాస ప్రాంతాలలో ఆటంకం కలిగితే సమాచారం అందించాలని పేర్కొన్నారు. అంటరానితనం, సంఘ బహిష్కరణ, అసమానతలు ఉంటే లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు. ప్రతి నెలా 30వ తేదీన పౌరహక్కుల దినోత్సవం ప్రతి నెలా ఒక గ్రామంలో అవగాహన సదస్సులో, సభలు, సమావేశాలు మండల స్థాయి అధికారులతో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ రవికుమార్, పాలకవర్గంతో పాటు ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారి స్టాలిన్, పాఠశాల హెచ్ఎం మార్క్, ప్రముఖులు వెంకటేశ్వర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతులకు రూ. 7 లక్షల రుణాలు పంపిణీ



*సత్తుపల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త:*

సత్తుపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏఎస్) పరిధిలోని రైతులకు పంట రుణాల కింద మంగళవారం డీసీసీబీ డైరెక్టర్ సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య 18 మంది రైతులకు రూ. 7 లక్షల విలువైన రుణాలను రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ గాన్ల సతీష్ కుమార్, సిబ్బంది విజయ్, సతీష్, రైతులు పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్టుపై స్పష్టత ఇవ్వాలి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*

గోదావరి వరద ప్రాంతాలకు, గ్రామాలకు పోలవరం ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేస్తూ బూర్గంపహాడ్ మండల కేంద్రంలో జేఏసీ ఆద్వర్యంలో అన్ని రాజకీయ పార్టీలు, మేధావులు, సామాజిక కార్యకర్తలు, సంఘ సేవకులు దీక్షలు చేపట్టి 13,14 రోజులు గడుస్తున్నపప్పటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టత ఇవ్వకపోవడం, స్థానిక ఎమ్మెల్యే సానుభూతి చూపడం గాని, సందర్శించకపోవడం బాధాకరమని సీపీఐ (ఎం.ఎల్) సబ్ డివిజన్ న్యూడెమోక్రసీ నాయకులు డి.పున్నంచంద్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏపీ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు, కాఫర్ డ్యాం నిర్మాణం వలన బూర్గంపహాడ్ మండలం భవిష్యత్తుపై ప్రభుత్వం తన వైఖరి తెలపాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తుపై తగిన ప్రణాళిక రూపొందించాలని కోరారు. లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేసి విశాల ఉద్యమాన్ని నిర్మిస్తామని అన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా సామగ్రి వితరణ



*తల్లాడ, ఆగష్టు 30,ప్రబాతవార్త*

తల్లాడ లయన్స్‌క్లబ్ అధ్యక్షులు దగ్గుల రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం జడిపిహెచ్ఎస్ అన్నారుగూడెం ఉన్నత పాఠశాలలో రూ. 10వేల విలువ గల 53 రకాల క్రీడా సామాగ్రిని వితరణగా అందజేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ విద్యార్దినీ విద్యార్దులు చదువుతోపాటు ఆటలలో కూడా ప్రావీణ్యత సంపాదించాలని ఈ క్రీడా సామాగ్రిని అందజేసినట్లు చెప్పారు. ఆర్‌సి దారా శ్రీనివాసరావు మాటా్లడుతూ చదువుతో పాటు ఆట మీద కూడా దృష్టి పెట్టి ఆటల ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందవచ్చన్నారు. మెమరీ పవర్ కూడా పెంచుకోవచ్చన్నారు. ప్రతి సంవత్సరం పాఠశాలకు బుక్స్, ఇపుడు ఆట వస్తువులు తల్లాడ లయన్స్‌క్లబ్ వారు ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ వేమిరెడ్డి వెంకట్ నారాయణరెడ్డి, ట్రెజరర్ అనుమోలు సర్వేశ్వరరావు, డిసి పులబల వెంకటేశ్వర్లు, మారెళ్ల వెంకటేశ్వరరావు, నున్నా తిరుమలరావు, తోట శ్రీనివాసరావు, కటికి శ్రీకాంత్,మాదినేని నరసింహారావు, ప్రధానోపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్దులు పాల్గొన్నారు.

## వాడవాడలా వినాయక ఉత్సవాలు

*పెనుబల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త ::*



నేడు వినాయకచవితి పర్వదినం సందర్భంగా తెలుగు ప్రజలు ఎంతో ఘనంగా నిర్వహించుకునే గణేష్ ఉత్సవాలకు మండల పరిధిలోని ఊరు, వాడ గణేష్ మండపాలతో సర్వాంగ సిద్దమయ్యారు. గడప గడపన గణేష్ ఉత్సవాలను జరుపుకునేందుకు తెలుగు ప్రజలు తమకు నచ్చిన రూపంలో గణనాధుడిని తెచ్చుకుని పూజలు నిర్వహించుకోవడానికి సిద్ధమయ్యారు. కులమతాలకు అతీతంగా వాడవాడలా జరుపుకునే గణేష్ ఉత్సవాలను ఘనంగా జరిపేందుకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ఇప్పటికే విత్తనాలతో కూడిన మట్టి గణపతి విగ్రహాలను మండల పరిధిలోని ప్రజలకు పంపిణీ చేయడం జరిగింది. వినాయక చవితి సందర్భంగా శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ అభినందనీయం



*పెనుబల్లి, ఆగస్టు 30, ప్రభాతవార్త ::*

లక్ష్య టాలెంట్ స్కూల్ చిన్నారులు 300 మట్టి గణపతి విగ్రహాలను మంగళవారం ఉచితంగా పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీఐ హనోక్ హాజరై మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా లక్ష్య స్కూల్ ఆధ్వర్యంలో మట్టి గణపతి విగ్రహాలు పంపిణీ చేయడం అభినందనీయం అన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన విద్యార్థులను, ఉపాధ్యాయులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, ప్రిన్సిపాల్ పాలగాని ఈశ్వర్, స్కూల్ సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బృహత్‌పల్లె ప్రకృతివనం పనులు ఆపేది లేదు

## -డిఆర్‌డివో పిడి విద్యాచందన వెల్లడి

*నేలకొండపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

నేలకొండపల్లి లోని శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద చేపట్టిన బృహత్ పల్లె ప్రకృతివనం పనులను ఎట్టి పరిస్థితిలో ఆపేది లేదని డిఆర్‌డివో పిడి విద్యాచందన వెల్లడించారు. జిల్లా కలక్టర్ ఆధేశాల మేరకు ఎండోమెంట్ స్ధలంలో బృహత్ పల్లె ప్రకృతివనం పనులను చేపట్టనున్నట్లు ఆమె చెప్పారు. ఈత చెట్లను తొలగించకుండా బృహత్‌పల్లె ప్రకృతివనం ఏర్పాటు చేస్తామని ఆమె చెప్పారు. బృహత్‌పల్లె ప్రకృతివనం ఏర్పాటు చేయాలని మండల అధికారులు, ఈతచెట్ల వనంలో బృహత్‌పల్లె



ప్రకృతివనం ఏర్పాటు చేయవద్దని కల్లుగీత కార్మికులు మధ్య నెలకొన్న వివాదంను పురస్కరించుకుని మంగళవారం డిఆర్‌డివో పిడి విద్యాచందన సదరు వివాద స్ధలంను సందర్శించి పరిశీలించారు. మొక్కల పెంపకం పేరుతో ఈతచెట్ల వనంను తొలగించవద్దని నేలకొండపల్లి కల్లుగీత కార్మిక సంఘం నాయకులు మల్లారపు నర్సింహరావు, కాసాని నాగేశ్వరరావు, యడవల్లి వీరస్వామి, బోయినపలి శ్రీనివాసరావు డిఆర్‌డివో పిడి విద్యాచందనకు వివరించారు. కల్లుగీత వృత్తి పైననే ఆధారపడి జీవిస్తున్న తమకు అన్యాయం చేయవద్దని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపలి ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ దార ప్రసాదు, నేలకొండపలి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, స్ధానిక ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొందయ్య, ఉపసర్పంచ్ లక్కం ఏడుకొండలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బిజేపి ప్రభుత్వం

*నేలకొండపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

కేంద్ర బిజేపి ప్రభుత్వం రైతాంగ వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండపర్తి గోవిందరావు తీవ్రంగా ధ్వజమెత్తారు. మంగళవారం మండల రైతు సంఘం సమావేశం నాయకుడు కనకబండి సీతారాములు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో కొండపర్తి గోవిందరావు మాట్లాడుతూ జిల్లాలో నకిలీ విత్తనాల వలన రైతులు నష్టపోతున్నారని ఆయన చెప్పారు. నకిలీ విత్తనాలు అమ్మిన వారి పై కఠినంగా చర్యలు తీసుకుని రైతులకు నష్టపరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేసారు. డాక్టర్ స్వామినాథన్ కమిటి



సిఫారస్‌లను అమలు చేయాలని ఆయన చెప్పారు. 57 ఏళ్ళు నిండిన ప్రతి కౌలురైతుకు రూ.10వేలు పెన్షన్ ఇవ్వాలని ఆయన చెప్పారు. గత నాలుగేళ్ళుగా అఖిలభారత కిసాన్ సభ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన డిమాండ్స్‌డేగా నిర్వహిస్తున్నట్లు ఆయన చెప్పారు. దీంట్లో భాగంగానే సెప్టెంబర్ 1వ తేదీన మండల తహసీల్దార్ కార్యాలయం, వ్యవసాయశాఖ కార్యాలయం ముందు ధర్నాలు నిర్వహించి అధికారులకు వినతిపత్రాలను అందచేయాలని ఆయన చెప్పారు. రైతులు అధిక సంఖ్యలో పాల్గొని డిమాండ్స్‌డేను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు దొండపాటి రమేష్, మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానప్రసాదు, రైతు సంఘం జిల్లా నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, భాణోత్ రామ్మూర్తి, మండల రైతు సంఘం కార్యదర్శి బాగం నర్సింహరావు, మండల సిపిఐ సహాయ కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు చావా గణపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీఆదిశంకరాచార్యుల విగ్రహం ఊరేగింపు

*నేలకొండపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*

శ్రీఆదిశంకరాచార్యుల వారి పాలరాతి విగ్రహంను మంగళవారం నేలకొండపల్లి గ్రామం నందు గ్రామ పురోహితుడు పంతంగి పవన్‌కుమార్‌శర్మ ఆధ్వర్యంలో బ్రాహ్మణ పెద్దలు, వేదపండితులు అత్యంత భక్తిశ్రద్దలతో సన్నాయి మేళ్ళతాళ్ళాలతో ఘనంగా ఊరేగింపు నిర్వహించారు. స్ధానిక కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి పుణ్యక్షేత్రం నుంచి పాలరాతితో చేయించిన శ్రీఆదిశంకరాచార్యుల వారి విగ్రహన్ని సోమవారం రాత్రి గ్రామానికి తీసుకు వచ్చారు. దీంతో మంగళవారం ఉదయం శ్రీఆదిశంకరాచార్యుల పాలరాతి విగ్రహంను గ్రామ వీధులలో ఊరేగింపుగా తీసుకు వెళ్ళారు. అనంతరం స్ధానిక గ్రామ పురోహితుడు పంతంగి పవన్‌కుమార్‌శర్మ స్వగృహం నందు శ్రీఆదిశంకరాచార్యుల పాలరాతి విగ్రహంకు వేదపండితుల మంత్రోచ్చాటనలతో అభిషేకాలు, హోమాలు జరిపించారు. శ్రీఆదిశంకరాచార్యుల ఆశీర్వచనంతో సమస్త ప్రజలు అందరూ ఆయురారోగ్యంతో ఉండాలని వారు పూజలు చేసారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వైస్‌గవర్నర్, కొరట్లగూడెం ఎంపిటిసి మెంబర్



రేగూరి వాసవి, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ దోసపాటి చంద్రశేఖర్, వాసవి క్లబ్ గ్రేటర్ నేలకొండపల్లి అధ్యక్షుడు దోసపాటి రామకృష్ణ వనిత భక్తరామదాసు అధ్యక్షురాలు కొత్తా కరుణ, జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు కొత్తా జనార్ధనరావు, బ్రాహ్మణ సంఘం పెద్దలు పెండ్యాల గోపాలకృష్ణ, పురిణం దివాకర్‌శర్మ, నాగమూర్తి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రి రహదారి పనుల పరిశీలన

*ముదిగొండ,ఆగస్టు 30, ప్రభాతవార్త :*



మండలలో పర్యటించిన కేంద్ర సహకార సంఘ సహాయ మంత్రి బిఎల్ వర్మ మంగళవారం ముదిగొండలో జాతీయ రహదారి పనులను పరిశీలిం చారు. పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్దేశించిన కాలపరమితులో పనులను పూర్తి చేచే విధంగా ప్రాణాళికను అమలు పరచుకోవాలని నిర్మాణ కాంట్రాక్టర్లకు మంత్రి తెలిపారు. ఈ రహదారులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మాణాలను చేపడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం తామే జాతీయ రహదారుల నిర్మాణం చేస్తున్నామని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. రాష్ట్రానికి జాతీయ రహదారుల నిధులతో ఎటువంటి సంబంధం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పై తోట నాగరాజు, శ్యామ్‌రాథోడ్, కొండ హరీష్, కొమ్మినేని సుధాకర్, వేణుగోపాల్‌రెడ్డి, బత్తుల ఆదినారాయణ, గుండు వెంకటేశ్వర్లు, అల్లిక శ్రీకాంత్, మీగడ కోటయ్య, గోవర్ధన్ రెడ్డి, మునేశ్వర్‌రావు, బెల్లంకొండ శ్రీను, బెండు సురేష్, ఉన్నాం వెంకయ్య, గుగులోత్ రవీంద్ర,బాల జగనగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడలా ముస్తాబైన గణేష్ మండపాలు

*తిరుమలాయపాలెం,ఆగస్టు 30, ప్రభాతవార్త :*



బుధవారం రోజున వినాయక చవితి సందర్భంగా మండల పరిధిలోని గ్రామాల్లో ప్రతి ప్రధాన కూడళ్ళో ఉత్సవ కమిటీ సభ్యులు ఎంతో ఘనంగా గణేష్ మండపాలను సుందర్భంగా తీర్చిదిద్దారు. విద్యుత్ దీపాలతో మండల పరిధిలోని పిండిప్రోలు తిరుమలాయపాలెం కొక్కిరేణి ఎర్రగడ్డ తాళ్ళచెరువు, బీరోలు, కాకరవాయి, బచ్చోడు, జూపేడ,సుబ్లేడ్, హైదర్‌సాయిపేట, జల్లేపల్లి, పాతర్లపాడు, వేదులచెరువు గ్రామాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు ఎంత ఘనంగా వినాయక చవితి వేడుకలు జరుపుకోవడానికి కమిటీ సభ్యులు సిద్దమయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ మంగీలాల్ మాట్లాడుతూ..... సకల శాస్త్రాలకు అధిపతిగా,బుద్ధికి, జ్ఞానానికి ఆరాధ్యుడిగా, ఆటంకాలను తొలగించే విఘ్నేశ్వరుడిగా, భక్తి శ్రద్దలతో హిందువులు గణనాథున్ని ఆరాధిస్తారనిఆయన అన్నారు. ఉత్తర కమిటీ సభ్యులు గ్రామాల్లో ప్రతి ఒక్కరు కులమతాలకు అతీతంగా స్నేహపూర్వకంగా ప్రశాంతమైన వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని పోలీస్ శాఖవారు సూచించిన నియమ నిబంధనకు కట్టుబడి పోలీస్ అనుమతులు తీసుకొని ఉత్సవాలు జరుపుకోవాలని ఆయనకోరారు.




## ఎస్సీ, ఎస్టీల హక్కుల పట్ల అవగాహన కలిగి ఉండాలి



*తిరుమలాయపాలెం,ఆగస్టు 30, ప్రభాతవార్త :*

మండల పరిధిలో ఉన్న గ్రామాలలో ఉన్న ఎస్సీ, ఎస్టీలు తమ హక్కుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలనితహశీల్దార్ డి పుల్లయ్య మంగళవారం పేర్కొన్నారు. షెడ్యూల్ కులాలల అభివృద్ధి శాఖ ఆద్వర్యంలో పిండిప్రోలు గ్రామంలో జరిగిన పౌరహక్కుల అవగాహన సదస్సులో ప్రసంగించారు. గ్రామాల్లో దళితులను అంటరాని వారుగా పరిగణిసేనత వెంటనే తమకు తెలియపర్చాలని , అదే విధంగా దళిత మహిళలపై అఘాయిత్యాలు జరిగినట్లయితే బాధితురాలు స్ధానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తే సరిపోతుందని విచారణకు డీఎస్పీ స్ధాయి అధికారి గ్రామానికి వచ్చి విచారణ చేస్తారని చెప్పారు. అనంతరం శ్రీ ఆందజేయస్వామి ఆలయంలో దళితులందరితో కలిసిపూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ జయరాం, ఎస్సీ హాస్టల్ వార్డెన్ రాయబారపు నాగరాజు, ఎంపీటీసీ పులుగుజ్జు వెంకటేశ్వర్లు, కార్యదర్శి బాలాజీ, ఉప సర్పంచ్ నామ ప్రసాద్, చామకూరి కిరణ్, గ్రామపెద్దలు పప్పుల ప్రసాద్, రావిళ్ళ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది



*తిరుమలాయపాలెం,ఆగస్టు 30, ప్రభాతవార్త :*

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని మాజీ కేంద్రమంత్రి రేణుక చౌదరి అన్నారు. మంగళవారం ఖమ్మం నగరంలో ఆ మర్యాదపూర్వకంగా మండల కాంగ్రెస్ నాయకులు ఉన్నం రాజా, ఎన్‌ఎస్‌యుఐ ఖమ్మం జిల్లా ఉపాద్యక్షులు జి మోహన్‌లు రేణుక చౌదరిని మర్యాదపూర్వకంగా కలిశారు. పాలేరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని పార్టీ ఎదుగుదలకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆమె వివరించినట్లు తెలిపారు. మండలంలో రాజకీయ పరిస్థితులపై ఉన్నం రాజును అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.

## దళితుల పట్ల వివక్షత చూపవద్దు

*నేలకొండపల్లి, ఆగస్టు 30 ప్రభాతవార్త:*



సమాజంలో దళితుల పట్ల వివక్షత చూపవద్దని, ప్రజలు అందరూ సమానమేనని నేలకొండపలి మండల తహసీల్దార్ దార ప్రసాదు వెల్లడించారు. మంగళ వారం చెరువుమాధారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో పౌరహక్కుల పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మండల తహసీల్దార్ దార ప్రసాదు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్టాల పట్ల అవగాహన కల్గి ఉండాలని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా చెరువుమాధారం గ్రామంలోని షిర్డీసాయిబాబా మందిరంలో దళితులతో కొబ్బరికాయలు కొట్టించి పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిడివో కే.జమలారెడ్డి, చెరువుమాధారం గ్రామ సర్పంచ్ ఈవూరి సుజాత, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు






















# అందరూ మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలి

<u>*కొత్తగూడెం, ఆగస్టు 30 - ప్రభాతవార్త:*</u>




పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అన్నారు. మంగళవారం పోస్టాఫీస్ సెంటర్‌లో కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఉచిత వినాయక మట్టి ప్రతిమల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలు, మేజర్ పంచాయతీల్లో 15 వేల మట్టి వినాయక విగ్రహాలు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. జిల్లా ప్రజలకు కలెక్టర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, డీపీఆర్‌వో శీలం శ్రీనివాసరావు, కాలుష్య నియంత్రణ మండలి అధికారులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.










